



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 158 | శుక్రవారం 18 - 7 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 158 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 18 FRIDAY JUIY 2025 PAGES : 8 Rs :2-00


# సమస్య ఎదురైతే సవాలుగా తీసుకొని పనిచేస్తా: సీఎం చంద్రబాబు

నందికొట్కూరు: రాయలసీమకు నీరు ఇచ్చానన్న సంతృప్తి ఎప్పటికీ మర్చిపోలేనని సీఎం చంద్రబాబు అన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు నీటితో బాగుపడే రైతులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాలలో సీఎం పర్యటించారు. జలహారతి కార్యక్రమంలో భాగంగా మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి హంద్రీనీవాకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతులతో నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. "రాయలసీమ కరవు, కష్టాలు, ప్రజల బాధలు నాకు తెలుసు. నేను ఇక్కడే పుట్టాను. ఇక్కడే పెరిగాను. అనంతపురంలో కరవు వస్తే గడ్డి తెచ్చి పశువులను కాపాడిన పార్టీ మాది. రాయదుర్గం ఎడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం. సీమ చరిత్రను తిరగరాయాలని ఎన్టీఆర్ తొలిసారి ఆలోచించారు. హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగుగంగకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. ఆయన ఆశయాలను తెదేపా నెరవేర్చింది. రాయలసీమకు నీరిచ్చాకే చెన్నైకి నీళ్లు ఇస్తానని ఆనాడు ఎన్టీఆర్ చెప్పారు. హంద్రీనీవా నీరు 550 కి.మీ ప్రవహించి చిత్తూరు, కుప్పం వరకు వెళ్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు



సాగునీరు అందుతుంది. మల్యాల ద్వారా సుమారు 4 టీఎంసీల నీరు తీసుకెళ్లవచ్చు. కృష్ణగిరి, పత్తికొండ, జీడిపల్లి, పీఏబీఆర్, మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి, మదనపల్లె, చిత్తూరుకు నీరిచ్చే అవకాశం వస్తుంది. సమస్య ఎదురైతే సవాలుగా తీసుకొని పనిచేసే మనస్తత్వం నాది. వేరే రాష్ట్రానికి వెళ్తున్న కియాను అనంతపురం తీసుకొచ్చా. 8 నెలల్లో గొల్లపల్లి పూర్తి చేసి కియాకు నీళ్లిచ్చిన ఘనత మాది. రాయలసీమ రైతు కుటుంబాల్లో మార్పు రావాలనేదే నా లక్ష్యం. తొలి దశలో 1.98 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు వస్తుంది.ఒక్క ఛాన్స్ అంటూ వచ్చి ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని నాశనం చేశారు. రాష్ట్రానికి పేరు రావాలని, ప్రజల జీవితాలు బాగుపడాలని నిత్యం కోరుకుంటా. రాయలసీమకు రూ.2 వేల కోట్లు కూడా వైకాపా ఖర్చు చేయలేదు. హంద్రీనీవాకు కనీసం రూపాయి ఖర్చుపెట్టారా? అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసింది మా ప్రభుత్వమే. మా హయాంలోనే పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, గండికోట వచ్చాయి. నదుల అనుసంధానం జరగాలనేది నా జీవిత ఆశయం. పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానిస్తే కరవు అనే మాటే ఉండదు. ఇప్పుడు రాయలసీమలోని అన్ని జలాశయాలు కళకళలాడుతున్నాయి. రాయలసీమను రతనాలసీమగా మారుస్తామనే ధైర్యం వచ్చింది. శ్రీశైలం నుంచి ఎస్ఆర్బీసీ, ముచ్చుమర్రి, మల్యాల కాల్వలు వస్తాయి. హంద్రీనీవా నుంచి అనంతపురం, పత్తికొండ, గొల్లపల్లికి మరో కాల్వ వెళ్తుంది. గాలేరు- నగరి నుంచి గండికోట, అవుకు, మైలవరానికి నీళ్లు వస్తాయి. శ్రీశైలం నుంచి ప్రారంభమైన నీరు తిరుపతికి వెళ్లే పరిస్థితి వస్తుంది.రాజకీయాలు సమస్యలు ఎప్పుడూ ఉంటాయి. క్లైమోర్ మైన్స్ కూడా నన్ను ఏమీ చేయలేకపో యాయి. రాయలసీమలో అన్ని రకాల వనరులు ఉన్నాయి. మంచి రోడ్లు ఉన్నాయి. ఎక్కడికైనా సులువుగా వెళ్లవచ్చు. వైకాపా హయాంలో ఐదేళ్లపాటు ఒక్క గుంత కూడా పూడ్చలేదు. రాష్ట్రంలో ఆర్అండ్బీ రోడ్లను అందంగా మారుస్తాం. చెప్పిన ప్రతిమాట నిలబెట్టుకుంటు న్నానా? లేదా? గత ప్రభుత్వం పింఛను రూ. వెయ్యికి పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకుంది. మేం వచ్చాక ఒకేసారి రూ. వెయ్యి పెంచి పింఛను ఇచ్చాం. దివ్యాంగుల పింఛను ఒకేసారి రూ.6 వేలకు పెంచిన ఘనత మాదే. పేదవాడికి అన్నం పెట్టే క్యాంటీన్లు మూసేశారు. మేం వచ్చాక మళ్లీ 207 అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. 21 దేవాలయాల్లో అన్నప్రసాదం ప్రారంభించాం" అని చంద్రబాబు అన్నారు.

## బనకచర్లపై జగన్ మాటలను చరిత్ర క్షమించదు

### మంత్రి పయ్యావుల కేశవ్



నందికొట్కూరు: రాయలసీమలో అరాచకం సృష్టించాలని మాజీ సీఎం జగన్ చూస్తున్నారని ఏపీ ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.మన జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. బనకచర్లపై జగన్ మాటలను చరిత్ర క్షమించదన్నారు. నంద్యాల జిల్లా మల్కాల పంపింగ్ స్టేషన్ వద్ద హంద్రీనీవా కాల్వకు సీఎం చంద్రబాబు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పయ్యావుల మాట్లాడారు." కేవలం 100 రోజుల్లోనే హంద్రీనీవా కాల్వ సామర్థ్యాన్ని 12 పంపులకు పెంచాం. వైకాపా హయాంలో గంప మట్టి కూడా తీయలేని పరిస్థితి నెలకొంది. జగన్ మళ్లీ పాలెగాళ్ల సంస్కృతిని ప్రోత్సహిస్తున్నారు. రాయలసీమను అభివృద్ధి చేసింది మా పార్టీయే. మీ వైపు ఎంతమంది మారినా.. మా వైపు ఒకే నాయకుడు ఉన్నారు. వైకాపా నేతలు రౌడీ రాజకీయాలు చేస్తున్నారు" అని పయ్యావుల కేశవ్ విమర్శించారు.


## పవన్ మాటిస్తే కేంద్రమైనా దిగిరావాల్సిందే..! ఇదే సాక్ష్యం..!

అమరావతి: రాష్ట్రంలో కూటమి సర్కార్ లో ప్రధాన భాగస్వామిగా ఉంటూనే ప్రజలకు తాను ఇచ్చిన హామీల్ని నిలబెట్టుకోవడంలో మాత్రం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. ముఖ్యంగా తనను తొలిసారి గెలిపించి అసెంబ్లీకి పంపిన పిఠాపురం నియోజకవర్గం విషయంలో అయితే అస్సలు రాజీపడటం లేదు. ఇదే క్రమంలో పవన్ కళ్యాణ్ పిఠాపురం పరిధిలోకి వచ్చే ఏ గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు .ఏపీలో గత ఎన్నికల సమయంలో తాను పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గం పరిధిలోకి వచ్చే ఉప్పాడ గ్రామం వద్ద తీర ప్రాంతం భారీగా కోతకు గురవుతున్న విషయం పవన్ కళ్యాణ్ దృష్టికి వచ్చింది. దీంతో తనను



ఎమ్మెల్యేగా గెలిపిస్తే బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి తీర ప్రాంతం కోతకు గురి కాకుండా కాపాడతామంటూ పవన్ హామీ ఇచ్చారు. ఈ మేరకు కేంద్రం వద్దకు ఇక్కడ తీర ప్రాంత రక్షిత గోడ కట్టాలని ప్రతిపాదనలు తయారు చేయించి పంపారు.ఉప్పాడ వద్ద తీర ప్రాంతం కోతకు గురవుతుండటంతో ఈ గ్రామ ప్రజల ఇళ్లు సముద్రంలో కలిసి పోతున్నాయి. అంతే కాదు సముద్రం ఎప్పుడు వచ్చి తమ ఇళ్లను ముంచేస్తుందో, తనలో కలిపేసుకుంటుందో తెలియక ఇక్కడి మత్స్యకారులకు నిద్రపట్టడం లేదు. ఈ సమస్యను గమనించిన పవన్ కళ్యాణ్ కేంద్రానికి ఉప్పాడ వద్ద రక్షణ గోడ నిర్మాణం కోసం రూ.323 కోట్లు కేటాయించాలని ప్రతిపాదనలు పంపారు. ఈ మేరకు పవన్ కళ్యాణ్ పంపిన విజ్ఞప్తికి కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది.తాజాగా పవన్ కళ్యాణ్ పంపిన ఉప్పాడ రక్షిత గోడ నిర్మాణానికి అవసరమైన రూ.323 కోట్ల నిదుల కేటాయింపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు జనసేన పార్టీ తన ఎక్స్ హ్యాండిల్ ఈ విషయాన్ని సంతోషంగా షేర్ చేసింది. కేంద్రం ఇచ్చే నిధులతో ఉప్పాడ వద్ద రక్షిత గోడ నిర్మాణం జరిగితే ఇక అక్కడ గ్రామానికి సముద్ర ముప్పు తొలగిపోతుంది. ముఖ్యంగా తుఫానులు వచ్చినప్పుడు, సముద్ర ఆటుపోట్లకు సైతం తీరం కోతకు గురికాకుండా ఉంటుందని అంచనా వేస్తున్నారు.

## ప్రియాంక గాంధీ భర్తపై ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ




న్యూఢిల్లీ : షికోపూర్ భూముల వ్యవహారానికి సంబంధించిన కేసులో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాపై ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసుకు సంబంధించి ఆయనను పలుమార్లు ఈడీ విచారణకు పిలిచి ప్రశ్నించింది.ఈడీ తెలిపిన వివరాల ప్రకారం, వాద్రాకు చెందిన కంపెనీ 2008లో గురుగ్రామ్లోని షికోపూర్లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ. 7.5 కోట్లు. ఆ తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీ డీఎల్ఎఫ్కు రూ. 58 కోట్లకు విక్రయించింది. ఈ డీల్పై మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి.దీంతో ఈడీ విచారణ జరుగుతోంది. ఈ కేసుకు సంబంధించి 2018లో రాబర్ట్ వాద్రాపై ఎఫ్ఐఆర్ నమోదైంది. వాద్రాతో పాటు నాటి హర్యానా ముఖ్యమంత్రి భూపేందర్ సింగ్ హుడా, రియాల్టీ సంస్థ డీఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును ఇందులో ప్రస్తావించారు. ఇందులో అవినీతి, ఫోర్జరీ చీటింగ్ తదితర నేరాలు నమోదయ్యాయి.

## లోకేశ్పై మాట తూలితే తాట తీస్తాం: ఎమ్మెల్సీ భూమిరెడ్డి




అమరావతి: ఏపీ మంత్రి లోకేశ్పై అనవసరంగా మాట తూలితే తాట తీస్తామని వైకాపా నేతలను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హెచ్చరించారు. లోకేశ్ ప్రజల నుంచి వచ్చిన నాయకుడని, 2019-24 మధ్య కాలంలో ఆయన రాష్ట్ర ప్రజల మధ్యనే ఉన్నారన్నారు. లోకేశ్ రాజకీయానికి జగన్ విలవిల్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్ మతిభ్రమించి అధికా రులను బెదిరిస్తున్నారని చురకలంటిం చారు. మరోవైపు జగన్ 'రప్పా రప్పా' డైలాగ్పై ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి 'ఎక్స్' వేదికగా స్పందించారు. రప్పా రప్పా నరుకుతాం అనేది దారితప్పిన వాళ్ల డైలాగ్ అని.. 'ప్రేమిస్తే పోయేదేమీ లేదు డ్యూడ్.. తిరిగి ప్రేమిస్తారు' ఇది రాష్ట్రాన్ని దారిలో పెట్టే డైలాగ్ అని పేర్కొన్నారు.

## దర్యాప్తు పూర్తికాకుండానే నిందలా..: మండిపడిన పైలట్ల సంఘం

న్యూఢిల్లీ : ఎయిరిండియా ఏఐ 171 దర్యాప్తు పూర్తికాకుండానే ముందస్తుగానే పైలట్లపై నిందలు వేయడంపై ది ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ అభ్యంతరం వ్యక్తంచేసింది .ఈ మేరకు బుధవారం రాత్రి ఓ ప్రకటన జారీ చేసింది. ప్రాథమిక దర్యాప్తులోని అంశాలు, విమాన ప్రమాదంపై వస్తున్న వ్యాఖ్యానాల పైనా మండిపడింది."పైలట్స్ అసోసియేషన్ ప్రతినిధులను దర్యాప్తు నుంచి దూరంగా ఉంచడంపై మా అసంతృప్తిని తెలియజేశాం. ప్రాథమిక నివేదికను అన్వయించడం, దానిని బహిర్గతం చేసిన విధానంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాం. కాక్పిట్ వాయిస్ రికార్డర్లో ఎంచుకొన్న అంశాలను మాత్రమే ప్రస్తావి ంచారు. అది పైలట్ల తప్పు అని చిత్రీకరించేటట్లు ఉంది. అటువంటి వైఖరి వల్ల ప్రయోజనం లేదు. సభ్యులు, ప్రజలు ఇప్పుడే ఓ నిర్ణయానికి రావొద్దని కోరుతున్నాం.అసలు పారదర్శకత, డేటా ఆధారిత, సమగ్ర దర్యాప్తు జరగకుండానే నిందను మోపడం తొందరపాటు అవుతుంది. అలాంటి వ్యాఖ్యలు



అత్యున్నత స్థాయి శిక్షణ పొందిన సిబ్బంది ప్రొఫెషనలిజంను దెబ్బతీస్తాయి. దీంతోపాటు వారి కుటుంబసభ్యులు, ఆత్మీయులను అనవసరమైన బాధకు గురిచేస్తాయి" అని పేర్కొన్నారు.ఇక ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఎయిర్లైన్ పైలట్స్ కూడా ముందస్తుగా నిర్ణయాలకు రావడంపై హెచ్చరించింది. ప్రాథమిక నివేదిక సహజంగానే ఎటువంటి సమాధానాలు అందించదని.. మరిన్ని ప్రశ్నలు లేవనెత్తిందని పేర్కొంది. దర్యాప్తు పూర్తయ్యే వరకు సంయమనం పాటించాలని కోరింది. ఎయిరిండియా 171 విమాన కెప్టెనే ఇంధన స్విచ్ను షట్డౌన్ చేశారని వాల్స్ట్రీట్ జర్నల్ పత్రిక అమెరికా అధికారులను ఉటంకిస్తూ కథనం ప్రచురించడాన్ని తప్పుపట్టారు. ఎయిరిండియా ఏఐ 171 ప్రమాదంపై ఇటీవలే ప్రాథమిక నివేదిక విడుదల చేశారు. విమానం గాల్లో ఉండగా ఇంజిన్లన్లు షట్డౌన్ కావడం, ఆ తర్వాత చేసిన రికవరీ ప్రయత్నాలు విఫలం కావడం వల్లే ప్రమాదం జరిగిందని నిర్ధరించారు. ఇక ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో కీలక భాగాలను విశ్లేషించింది. దీంతోపాటు పోస్టుమార్టం రిపోర్టులు, పరికరాల తనిఖీలను ఇంకా నిర్వహిస్తోంది. ఇప్పటికే బోయింగ్ 787-8కు సంబంధించి, జీఈఎన్ఎక్స్-1బీ ఇంజిన్లకు సంబంధించి ఎటువంటి అడ్వైజరీని జారీ చేయలేదు.ఈ ఘటన తర్వాత ఎయిరిండియా సంస్థ తమ బోయింగ్ 787-8 విమానాల్లో ఇంధన స్విచ్ల తనిఖీలు నిర్వహించింది. వీటిల్లో అన్నీ సజావుగానే ఉన్నట్లు తేలిందని సంస్థ వెల్లడించింది.

## జగన్.. పోలీసుల్ని బెదిరించడం సరికాదు

### పోలీసు అధికారుల సంఘం



విజయవాడ: వైకాపా అధినేత జగన్.. డీఐజీ స్థాయి అధికారులను మాఫియా డాన్లతో పోల్చడం అత్యంత దారుణమని రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస రావు అన్నారు.విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇలాంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటివని అన్నారు. వైకాపా ప్రభుత్వం హయాంలోనూ ఇదే పోలీసులు పనిచేసిన విషయం జగన్ మర్చిపోయారా అని ప్రశ్నించారు. చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా విధులు నిర్వహిస్తామన్న శ్రీనివాసరావు.. అభ్యంతరాలుంటే న్యాయస్థానాలను ఆశ్రయించాలి కానీ, ఇష్టారీతిన ఆరో పణలు చేయడం సమంజసం కాదన్నారు. ఐపీఎస్ సిద్ధార్థ్ కౌశల్ వీఆర్ఎస్పైన జగన్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని స్పష్టం చేశారు. పోలీసుల్ని బెదిరించడం సరికాదన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# వసతి గృహాల్లోని విద్యార్థులను మీ సొంత పిల్లలుగా భావించాలి: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 17: వసతి గృహాల్లోని విద్యార్థుల చదువులు మెరుగుపడాలి, వారి సంక్షేమమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగుల సంక్షేమ ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణపై ఆ శాఖల జిల్లా అధికారులతో గురువారం ఆయన స్థానిక కలెక్టరేట్లో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఉన్నతమైన భవిష్యత్తుకు పునాదులు వేయాలని కలెక్టర్ చెప్పారు. వసతి గృహాలలోని విద్యార్థులను మీ సొంత పిల్లలుగా భావించాలన్నారు. వారి చదువుల కొరకు ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధులు వృధా కారాదన్నారు. వసతి గృహాలలో మంచిగా చదువుకోవడానికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు. విద్యార్థుల సంరక్షణ బాధ్యత వసతి గృహ సంక్షేమ అధికారులదేనన్నారు. ఏ ఎస్ డబ్ల్యూ ఓ లు, ఏబిసిడబ్ల్యూఓ లు ప్రతిరోజు ఒక వసతి గృహాన్ని విధిగా తనిఖీ చేయాలన్నారు. జిల్లా సంక్షేమశాఖల అధికారులు వారంలో మూడు వసతి గృహాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు. 25 ఎస్సీ సంక్షేమ వసతి గృహాలలోని 1,474 విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. అలాగే జిల్లాలోని 10 ఎస్టీ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో మొత్తం 779 మంది విద్యార్థులు ఉండగా, 27 బిసి వసతి గృహాలలో 827 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. విద్యార్థుల హాజరు, ఎఫ్ ఆర్ ఎస్ వివరాలు ప్రతిరోజు కలెక్టర్ కార్యాలయానికి పంపాలన్నారు. వసతి గృహాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను హెచ్ డబ్ల్యు ఓ లు, జిల్లా సంక్షేమ అధికారుల ఫోన్లకు అనుసంధానించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో అడ్మిషన్లు పెరగడానికి వారం రోజులపాటు గ్రామాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. భావితరాల కొరకు వసతి గృహాలను సమర్థంగా నిర్వహించాలని ఆయన పలు సూచనలు చేశారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ వెంకట మురళి ఆదేశించారు. అధిక పోషక విలువలు ఉండేలా ప్రభుత్వమే మెనూ జారీ చేసిందన్నారు. ఆప్రకారమే నాణ్యమైన భోజనం, అల్పాహారం విద్యార్థులకు అందించాలన్నారు. నాణ్యత లోపిస్తే విద్యార్థులు రోగాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. వంటశాలలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహారం కలుషితం గాకుండా చూసుకోవాలన్నారు. భోజనం తయారీలో నాణ్యత లోపించినా, నిర్లిప్తంగా వ్యవహరించిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాలుగో తరగతి ఉద్యోగుల పనితీరు సరిగా లేకపోతే తక్షణమే నివేదిక పంపాలన్నారు. వసతి గృహాలలో పరిశుభ్రమైన తాగునీరు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్వో ప్లాంట్లు చక్కగా వినియోగించుకోవాలన్నారు. వసతి గృహాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పంచాయతీ అధికారులు చేపట్టాలన్నారు. వసతి గృహాలను నెలలో రెండు పర్యాయాలు వైద్యాధికారులు పరిశీలించాలన్నారు. అనుమతి లేకుండా విద్యార్థులను ఎట్టి పరిస్థితులలో బయటకు పంపరాదని హెచ్చరించారు. సచివాలయంలోని మహిళా పోలీస్ ప్రతిరోజు తమకు కేటాయించిన వసతి గృహాలను తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల వద్ద పోలీస్ పెట్రోలింగ్ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని జె రాజాదిబోరా, బిసి సంక్షేమ అధికారిని శివలీల, ఎస్టి సంక్షేమ శాఖ అధికారి ప్రకాష్ రావు, మహిళ, శిశు సంక్షేమశాఖ పిడి రాధా మాధవి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడి సువార్త, సహాయ సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రోద్బలంతోనే వైసిపి శ్రేణులపై తప్పుడు కేసులు ?

## తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారంటూ నిరసన తెలిపిన వైసిపి నాయకులు :జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన వైసిపి నాయకులు

రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 17: జిల్లాలో వైసిపి కార్యకర్తలు నాయకుల పై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని మాజీ మంత్రి మేరుగ నాగార్జున, శాసన సభ మాజీ ఉపసభాపతి కోన రఘుపతి ఆరోపించారు. జిల్లాలోని పార్టీ ఇన్చార్జిలతో కలిసి ఎస్పీ తుషార్ డూడి కి వినతి పత్రాన్ని అందజేశారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని చెప్పారు. జిల్లాలో వైసీపీ కార్యకర్తలపై పెడుతున్న తప్పుడు కేసులపై పరిశీలించాలని అన్నారు. అనంతరం వైసిపి నాయకులు బాపట్ల జిల్లా పోలీసు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో జరుగుతున్న తప్పుడు కేసులపై ఎస్పీకి వివరించామని తెలిపారు. దీని పై సానుకూలంగా స్పందించిన ఎస్పీ తగిన విధంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు వైసిపి నాయకులు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రోద్బలంతో వైసిపి శ్రేణులపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. అధికారంలో ఉన్నాం కదా అని కూటమి నాయకులు రెచ్చిపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉ ంటుందని అన్నారు. తప్పుడు కేసులు నమోదు చేస్తే ప్రభుత్వాలు మారినప్పుడు పోలీసు అధికారులు ఇబ్బందులు పడతారని గుర్తెరిగి మసలుకోవాలని సూచించారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులపై నమోదైన తప్పుడు కేసులను పునః పరిశీలన చేసి ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి, రేపల్లె వైసిపి ఇన్చార్జి ఈవూరి గణేష్, వేమూరు వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# ఎంతో ఘన చరిత్ర గల "టౌన్ హాల్"



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 17: అనాదిగా ఎన్నో సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకు బాపట్ల టౌన్ హాల్ పట్టుగొమ్మగా నిలిచిందని బాపట్ల ఆర్ డి వో పి గ్లోరియా అన్నారు. టౌన్ హాల్ 120వ వార్షికోత్సవ కార్యక్రమం లో గురువారం ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలుగు ప్రజల స్వరాష్ట్రవాంఛ కు టౌన్ హాల్ ముత్యాల పందిరి వేసింది. ఎందరో జాతీయ నాయకుల ప్రసంగాలకు సాక్షిభూతంగా నిలిచింది. ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టింది. 1913 లో ప్రదమాంధ్ర మహా సభ ఇక్కడే జరిగింది. ఇలా టౌన్ హాల్ ఆంధ్రోద్యమానికి పురుడు పోసింది. భాషా ప్రయుక్త రాష్ట్ర వాదనకు బీజం వేసింది. టౌన్ హాల్ కు 1905 జూలై 17న అప్పటి గుంటూరు జిల్లా కలెక్టర్ బ్రూడీ ప్రారంభోత్సవం చేశారు. టౌన్ హాల్ ది 12 దశాబ్దాల చరిత్ర. ఇది ఎందరో కవులు, కళాకారులకు ఆలంబనగా నిలిచింది. చారిత్రక టౌన్ హాల్ 120వ వార్షికోత్సవ సందర్భంగా ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో, అక్కడి తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, నాటి టౌన్ హాల్ వ్యవస్థాపకులకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో , ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, , ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఏ వి రమణారావు, రచయిత మల్లికార్జున, ఖాజీ పాలెం డిగ్రీ కళాశాల పూర్వ ప్రిన్సిపల్ కృష్ణంరాజు,అధ్యాపకులు డాక్టర్ అబ్దుల్ కలాం, రత్నేశ్వర రావు, మల్లేశ్వరి, సుశీలా వతి, వెంకట లక్ష్మమ్మ పద్మజ, విద్యార్థులు,న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై మరింత దృష్టి పెట్టాలి: జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 17: పారిశుద్ధ్య కార్యక్రమాలలో బాపట్ల జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ముందు వరుసలో నిలిచిందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్ వెల్లడించారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుంచి గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడారు. పారిశుధ్యంపై ప్రణాళిక మరియు కార్యాచరణ (ఎస్ ఎఎస్ ఎఎ) నివేదికలో బాపట్ల 79 శాతం సాధించిందని ముఖ్య కార్యదర్శి తెలిపారు. జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ, "ఇది బాపట్ల జిల్లా అధికార యంత్రాంగం, సిబ్బంది, ప్రజల సమష్టి కృషి ఫలితం. గ్రామస్థాయి నుంచి ప్రతి ఒక్కరి సహకారంతోనే ఈ స్థాయికి వచ్చాం" అని తెలిపారు. అధికారులను అభినందించిన కలెక్టర్, "ఇప్పటి నుంచి పారిశుద్ధ్యంపై మరింత దృష్టి పెట్టాలి. ప్రజల్లో అవగాహన పెంచాలి. సాధించిన స్థాయిని నిలబెట్టుకుని, ఇంకో మెట్టు పైకి వెళ్లాలి" అని సూచించారు. జిల్లాలో నూరు శాతం స్వచ్ఛ బాపట్ల జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు పూర్తి స్థాయిలో పని చేయాలని కోరారు. జిల్లాలో తడి%-%పొడి చెత్తను వేరు చేయడం, చెత్త సేకరణ, మురుగు నీటి నిర్వహణ వంటి అంశాల్లో పురోగతి కనిపిస్తోంది. ఇక పూర్తి స్థాయిలో నూటికి నూరు శాతం స్వచ్ఛత వైపు అధికారులు అడుగులు వేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# నిర్విరామంగా బాపట్లలో కొనసాగుతున్న "సుపరిపాలనలో తొలి అడుగు"



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 17: కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో బాపట్ల పట్టణంలోని 18వ వార్డులో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలను ప్రజలకు అందించారు. ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని నాయకులకు, అధికారులకు సూచించారు. అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర



వర్మ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి తాత జయప్రకాష్ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, వార్డు ప్రెసిడెంట్ అనీఫ్, మాజీ కౌన్సిలర్ యక్కలదీవి నాగరాజు, యూనిట్ ఇన్ ఛార్జ్ బూర్లె రామ సుబ్బారావు , బూత్ ఇన్ ఛార్జ్, వార్డు కమిటీ నాయకులు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని జయప్రదం చేయండి: తాండ్ర సాంబశివరావు



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 17: జూలై నెల 20 వ తేదీన అనంతపురం లోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ప్రతిష్టాత్మకంగా జరగబోవు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం యొక్క మొదటి జనరల్ బాడి మీటింగ్ మరియు నామినేటెడ్ పోస్టుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి జనరల్ బాడి సభ్యులతో పాటు మాజీ సైనికులందరూ తరలి రావాలి అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పిలుపునిచ్చారు. గురువారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయము నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ ఈ సమావేశంలో నామినేటెడ్ పోస్టుల ప్రమాణ స్వీకారం తో పాటు, మాజీ సైనికుల సంక్షేమం కోసం భవిష్యత్తు ప్రణాళికపై చర్చలు జరిపి, కార్యాచరణ ప్రకటన ఉంటుంది అని తెలియ జేశారు. మాజీ సైనికుల కు ల్యాండ్ ఆలోట్ మెంట్ విషయమై రిటైర్మెంట్ తర్వాత మూడు సంవత్సరాల లోపులోనే అప్లై చేసుకునే విధానానికి స్వస్తి పలకాలని, మాజీ సైనికుడు తన జీవిత కాలంలో ఎప్పుడైనా ల్యాండ్ కోసం అప్లై చేసుకోవటానికి వెసులుబాటు కల్పించాలి అని రాష్ట్ర కమిటి, ప్రభుత్వ పెద్దలు అయినటువంటి ముఖ్యమంత్రి కి, ప్రిన్సిపల్ సెక్రెటరీ కి మరియు సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కు పంపిన లెటర్ కు మద్దతుగా ప్రతి అసోసియేషన్ నుండి లెటర్ లు రాష్ట్ర కమిటీకి అందించాలి అని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర స్థాయి సమావేశం కొరకు పగడ్బందిగా ఏర్పాట్లు చేస్తున్న అనంతపురం జిల్లా మాజీ సైనిక అసోసియేషన్ సభ్యులకు అందరూ సహకరించి, ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తాడివాక రుక్మధర రావు మరియు షేక్ కరిముల్లా లు పాల్గొన్నారు.

# అంత దుర్మార్గమా... ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

- -రైతుల కోసం చారిత్రాత్మక నిర్ణయాలతో ముందుకు
- -గతంలో ఎన్నడూ లేని కష్టనష్టాల్లో ఉన్న రైతులకు అండగా నిలిచాం
- -రైతులకు మేలు చేయాల్సింది పోయి..తెరవెనక కుట్రలా..
- -చివరి వరకు కొనుగోలు చేస్తామని చెప్పాం
- -ఒకరిద్దరిని అడ్డం పెట్టుకొని రైతులపై కక్ష: చౌకబారు కుట్రలకు పాల్పడితే ఉపేక్షించం




రాయల్ జర్నలిజం(పర్చూరు) జూలై 17: బర్లీ పొగాకు రైతులకు అండగా నిలవాలనే తలంపుతో చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని ప్రభుత్వం ముందుకెళ్తుంటే... ఈ విధంగా వైసిపి నేతలు తెర వెనుక ఉండి కుట్రలు చేయడం దుర్మార్గమని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. పొగాకు రైతులపై ఎందుకీ పగ అనే శీర్షిక ప్రచురణపై ఎమ్మెల్యే ఏలూరి అసహనం వ్యక్తం చేశారు. కష్టాల్లో ఉన్న రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచి, మార్క్ఫెడ్ ద్వారా బర్లీ కొనుగోలు చేస్తుంటే వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా కథనాన్ని రాశారని మండిపడ్డారు. ఇబ్బందుల్లో ఉన్న రైతులకు ధైర్యం చెప్పాల్సిన సమయంలో ఇలా తప్పుడు కథనాల వల్ల రైతులు మానసికంగా కుంగిపోతా రన్నారు. కంపెనీలు కనికరించనప్పుడు ప్రభుత్వం స్పందించి రైతులకు అండగా నిలబడిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సాహసోపిత నిర్ణయం తీసుకొని బర్లీ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం కొనుగోలు చేపట్టారని పేర్కొన్నారు. రైతు క్షేమ, సంక్షేమమే ప్రభుత్వం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాల ప్రారంభంలోనే మూడు నెలలపాటు నిర్విరామంగా కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయని తనతో పాటు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కూడా ప్రకటించారని గుర్తు చేశారు. స్లాట్ రావడానికి టైం పడుతుందని ఆదిలోనే ప్రకటించినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. రైతులు కొంత సంయమనం పాటించాలని పదే పదే చెప్పినట్లు వెల్లడించారు. ప్రభుత్వం ఎక్కడా కూడా రాజకీయాలకు తావు లేకుండా పారదర్శకంగా సాగిస్తుందన్నారు. ఈ ప్రక్రియ సజావుగా సాగడం ఇష్టంలేని కొందరు వైసీపీ నేతలు ఎవరో ఒకరిద్దరిని అడ్డం పెట్టుకొని మొత్తం రైతులపై కక్షగట్టి దుర్మార్గపు కుట్రలకు పాల్పడుతుందని ఆరోపించారు. అసలే తీవ్ర ఒడదొడుక్కుల్లో ఉన్న రైతుల పట్ల కనికరం లేకుండా అన్యాయానికి ఒడిగట్టారన్నారు. ఈ దుర్మార్గం వల్ల ఎక్కడైనా రైతులు అఘాయిత్యానికి పాల్పడితే ఎవరు బాధ్యత తీసుకుంటారని ప్రశ్నించారు. గతంలో పార్టీలకు అతీతంగా సమావేశం పెట్టి రైతులను ఒకే వేదిక పైకి తెచ్చి జెండాలను ఎజెండాలకు అతీతంగా సమావేశం నిర్వహించామని అది విశ్వసనీయత అన్నారు. రైతు సంక్షేమం కోసం... చివరాకు వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,ఎలాంటి సందేహం అవసరం లేదన్నారు. చౌకబారు కుట్రలగుబ్బలు పడే ఎవరినైనా ఏ శక్తులనైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా తీరు మార్చుకొని రైతులకు ధైర్యం ఇచ్చేలా కార్యక్రమాలు చేయాలని, ప్రభుత్వానికి సూచనలు పూర్వకంగా సలహాలు ఇస్తే తీసుకుంటామని పేర్కొన్నారు. "రాజకీయ స్వార్థంతో తప్పుడు కథనాలు వండి వార్చడం తగదు. నిజాలను వక్రీకరించి రైతులను భయభ్రాంతులకు గురిచేయడం బాధ్యతాయుత పాత్రికేయ ధోరణి సరికాదన్నారు. రైతుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు.

# సాక్షి పై కర్షకుల కన్నెర్ర....

- బర్లీ పొగాకు విక్రయాలపై తప్పుడు కథనాల ప్రచురణపై ఆగ్రహం
- సాక్షి దినపత్రిక ప్రతులు దహనం
- రైతుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీయొద్దంటూ ఆగ్రహం
- తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్
- మోసపూరిత కథనాలపై...పర్చూరు పోలీస్ స్టేషన్లో రైతుల ఫిర్యాదు



రాయల్ జర్నలిజం(పర్చూరు) జూలై 17: రైతులను భయభ్రాంతులకు గురిచేసే తప్పుడు కథనాలను సాక్షి దినపత్రిక ప్రచురించడంపై బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గ రైతులు కన్నెర్ర చేశారు. రైతుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా సాక్షి కథనాలు రాస్తుందంటూ ఆందోళన చేశారు. సాక్షి పేపర్ పై చర్యలు తీసుకోవాలని పొగాకు రైతులు పర్చూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి పొగాకు రైతుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా సాక్షి కథనం రాసారన్నారని , నూతలపాడు కు చెందిన ఓ రైతు పాడైన పనికిరాని పొగాకును ఎరువుగా ఉపయోగించేందుకు ట్రాక్టర్ తో తొక్కించాడు. ఆ పొగాకు రైతు ప్రమేయం లేకుండా పొగాకు రైతులపై ఎందుకీ పగ అనే శీర్షికన ప్రచురణ చేసిన వార్తపై మండిపడ్డ రైతులు పర్చూరు బొమ్మలకూడలిలో సాక్షి దినపత్రిక ప్రతులను దహనం చేశారు. తప్పుడు కథనాలు రాసిన వారిపై చర్యలు తీసుకోవాలని , రైతుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధానం సరికాదని, రైతులను భయభ్రాంతులకు గురి చేయడం తగదని తప్పుడు వార్తలు రాసిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంపై బురద చల్లే సాక్షి కుయుక్తులను మానుకోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పొగాకు రైతులు మాట్లాడుతూ తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక కంపెనీలు కొనుగోలు చేయక దిక్కుతోచని.. స్థితిలో ఉన్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా. బర్లీ పొగాకును కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో ముఖ్యమంత్రి చంద్రబాబు ఔదార్యం చూపి పంటలను కొనుగోలు చేస్తున్నారని వెల్లడించారు. రాజకీయ కుట్రలో భాగంగానే సాక్షి తప్పుడు కథనాలు ప్రచురించి రైతుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తుందని మండిపడ్డారు. పర్చూరు నియోజకవర్గంలో అధికంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని... దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రత్యేకంగా నిలిచిందన్నారు..కష్టాల్లో ఉన్న రైతులకు ప్రభుత్వం ధైర్యం కల్పించిందన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కొనుగోలు చేస్తుండగా...రాజకీయ స్వార్థంతో సాక్షి తప్పుడు కథనాలు రాయటం మంచిపద్దతి కాదన్నారు. ఈ సందర్భంగా నూతలపాడు పొగాకు రైతు సుబ్బారెడ్డి మాట్లాడుతూ సాక్షి దినపత్రిక తప్పుడు కథనాలు రాస్తుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. పొగాకు రైతుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా సాక్షి కథనం రాసారన్నారు. అయితే తానుపండించిన పొగాకును గోదాము లో నిల్వ ఉంచానని..పాడైన పొగాకుని పొలానికి ఎరువుగా తొక్కిస్తున్నానన్నారు. దాన్ని ఫోటో తీసి సాక్షిలో తప్పుగా వార్త రాశారని చెప్పారు. పొగాకు కంపెనీలు కనికరించలేదని, ప్రభుత్వం స్పందించిం మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోళ్ళు జరిపారన్నారు. రాజకీయాలకు తావు లేకుండా పార్టీలకతీతంగా కొనుగోలు జరుగుతున్నాయని ఆదర్శ రైతు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం బర్లీ రైతులు మోసపూరిత కథనాలు రాసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పర్చూరు ఎస్సై జీవి చౌదరికి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.




# జిల్లాలో ఆక్వా ఉత్పత్తుల సాగు పెంచడానికి అవసరమైన భూమిని గుర్తించాలి:జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 17: బాపట్ల జిల్లాలో స్థిరమైన ఆక్వాకల్చర్ ను ప్రోత్సహించడానికి విస్తీర్ణం పెంచడానికి జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆమోదం తెలిపారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లాలో ఆక్వా ఉత్పత్తుల సాగు పెంచడానికి అవసరమైన భూమిని గుర్తించాలని జిల్లా కలెక్టర్ మత్స్యశాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 17603.80 ఎకరాల విస్తీర్ణంలో ఆక్వా కల్చర్ సాగు జరుగుతుందని మత్స్య శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. జిల్లాలో ప్రస్తుతం ఆక్వా జోన్ కానీ ప్రాంతాల కింద వర్గీకరించబడిన కొన్ని అర్హత కలిగిన ఆక్వా కల్చర్ ప్రాంతాలను పునః సర్వే నిర్వహించడానికి ప్రభుత్వం సూచనలు మార్గదర్శకాలు జారీ చేసిందని,ప్రభుత్వ సూచనల మేరకు జిల్లాలో ఆక్వా కల్చర్ విస్తీర్ణం కు పునః సర్వే నిర్వహించడం జరిగిందని మత్స్య శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. మత్స్యశాఖ అధికారులు నిర్వహించిన సర్వే వివరాల పై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ప్రస్తుతం జిల్లాలో 3067.16 ఎకరాలలో ఆక్వా కల్చర్ విస్తరింప చేయడానికి అనుకూలంగా ఉందని, అదేవిధంగా భవిష్యత్తు తరాలలో ఆక్వాకల్చర్ ను విస్తరింప చేయడానికి 3361.14 ఎకరాల భూమి అణువుగా ఉందని మత్యశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఆక్వాకల్చర్ విస్తీర్ణతకు అనువైన భూమి విషయమై జిల్లా కలెక్టర్ మత్స్యశాఖ అధికారులను, ఆయా మండల తహసిల్దార్ లను ఆరా తీశారు. ఆక్వాకల్చర్ సాగుకు అనువైన భూమి పూర్తిగా రైతు వారి పట్టా భూమిగా గుర్తించినట్లు వారు జిల్లా కలెక్టర్ వివరించారు. ఆక్వా జొనేషన్ వలన సారవంతమైన వ్యవసాయ భూములను అనధికారికంగా ఆక్వా కల్చర్ గా మార్చడానికి నియంత్రించడం మరియు నిషేధించడం జరుగుతు oదని, స్థిరమైన ఆక్వాకల్చర్ ను ప్రోత్సహించడం జరుగుతుందని అధికారులు కలెక్టర్ వివరించారు. లోతట్టు గ్రామాలు, నీరు నిలిచిపోయే అవకాశం ఉన్న ప్రాంతాలు మరియు వ్యవసాయపరంగా ఉత్పాదకత లేని నేలలు వంటి అనుకూలమైన ప్రాంతాల్లో ఆక్వా కల్చర్ చేపట్టడం జరుగుతుందని అధికారులు కలెక్టర్ వివరించారు. ఆక్వా జోన్లో రవాణా సౌకర్యం, విద్యుత్ సరఫరా, అప్రోచ్ రోడ్లు మరియు డ్రైనేజీ సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతాయని వారు జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఆక్వాకల్చర్ సాగు విస్తరింప చేస్తే ఉత్పత్తులు అధికమవుతాయని విదేశీ మారకద్రవ్యం పెరుగుతుందని, తద్వారా జిల్లా యొక్క జీడీపీ రేటు పెరుగుతుందని, రైతులకు జీవనోపాధి అవకాశాలు మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆక్వా జోన్ విస్తీర్ణతకు సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సభ్యులు తయారుచేసిన ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు శ్రీనివాస్ నాయక్, ఉప సంచాలకులు గాలి దేముడు, చీరాల సహాయ సంచాలకులు కృష్ణ కిషోర్, నిజాంపట్నం సహాయ సంచాలకులు సైదా నాయక్, ఎఫ్డిఓ కిషోర్ రెడ్డి, ఆక్వా రైతులు, సాంకేతికలు వీక్షణ సమావేశం ద్వారా జిల్లా స్థాయి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గణాంకాలు అనేవి కంప్యూటింగ్ రంగానికి ఒక మూలస్తంభం వంటివి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 17: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం "అధునాతన కంప్యూటింగ్లో గణాంకాల పాత్ర" అనే అంశంపై అతిథి ఉపన్యాసం ఎంతో విజ్ఞానభరితంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ మరియు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాలు సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, కార్యదర్శి మానం నాగేశ్వరరావు గవర్నింగ్ బాడీ మెంబెర్స్ పి. నాగ రాజు, పి. భావన్నారాయణ చౌదరి, టి. సుబ్బా రావు, ప్రిన్సిపాల్ డా. ఎన్. రామాదేవి, హాజరై గణాంకాల ప్రాముఖ్యతపై తమ విలువైన అభిప్రాయాలను తెలియజేశారు. ముఖ్య వక్తగా హాజరైన వెంకట్ ఇక్కుర్తి గణాంకవేత్త, డేటా సైంటిస్ట్, విద్యావేత్త మరియు (యుఎస్ సిటిజన్) "గణాంక పద్ధతులు మరియు కంప్యూటింగ్ యుగం" అనే అంశంపై విశ్లేషణాత్మకంగా ఉపన్యాసం అందించారు. వారు మాట్లాడుతూ "గణాంకాలు అనేవి కేవలం గణనలు కాదు. ఇవి డేటా వెనుక దాగిన కథనాలను తెలియజేసే శక్తివంతమైన సాధనంగా మారాయి. ఆధునిక కంప్యూటింగ్ పద్ధతుల సహాయంతో ఈ గణాంకాలను ఉపయోగించి జీవితాన్ని మార్చగల పరిష్కారాలను రూపొందిం చవచ్చు," అని వివరించారు. అంతేకాకుండా, వారు సమయ నిర్వహణ (టైం మ్యానేజ్ మెంట్) మరియు జీవన నైపుణ్యాలు (లైఫ్ స్కిల్స్) ప్రాముఖ్యతను కూడా పేర్కొన్నారు. విజ్ఞానంతో పాటు సరైన వ్యక్తిత్వ వికాసం విద్యార్థుల సంతులిత అభివృద్ధికి ఎంతో అవసరమని ఆయన విశదీకరించారు. అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ "గణాంకాలు అనేవి కంప్యూటింగ్ రంగానికి ఒక మూలస్తంభం వంటివి. ఇవి డేటాలోని లోతైన అర్థాలను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయి." అని వ్యాఖ్యానించారు. కార్యదర్శి మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ "ప్రస్తుత డేటా శతాబ్దంలో గణాంకాల విజ్ఞానం లేకుండా డేటా శాస్త్రం, మెషిన్ లెర్నింగ్ వంటి రంగాలు అసంపూర్తిగా ఉంటాయి." అని అభిప్రాయపడ్డారు. ప్రిన్సిపాల్ డా. ఎన్. రామాదేవి మాట్లాడుతూ ఈ సందర్భంగా "ఇప్పటి తరం విద్యార్థులు గణాంకాల ప్రాముఖ్యతను బలంగా గ్రహించాలి. ఇవి పరిశోధన, డేటా ఆధారిత నిర్ణయాలు, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిలో కీలకమైన మార్గదర్శక శక్తిగా మారుతున్నాయి. ఈ తరహా ఉపన్యాసాలు విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచనాశైలిని పెంపొందించడంలో ఎంతో దోహదపడతాయి." అని తెలియచేశారు. సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి ప్రొఫెసర్ వి. చక్రధర్, డేటా సైన్స్ విభాగాధిపతి డా. పి. పర్ధసారధి మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగాధిపతి డా. కె. మనీదీప్ ఈ ఈవెంట్లో పాల్గొని సమన్వయం చేశారు.

# అర్హులకు నివేశ స్థలాలు మంజూరు చేస్తాం... తహసిల్దార్ షలీమా



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 17: ప్రభుత్వ భూములలో నివాసాలు ఏర్పాటు చేసుకొని క్రమబద్ధీకరణ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారి గృహాలను ప్రభుత్వ నిర్దేశించిన అనుమతుల ప్రకారం విచారణ చేపడుతున్నామని బాపట్ల తహసిల్దార్ షలీమా అన్నారు. బాపట్ల మండలం వెదుల్లపల్లి గ్రామంలోని కొల్లా వెంకయ్య కాలనీలో ప్రభుత్వ భూమిలో గృహాలు నిర్మించుకున్న స్థానికులను తహసిల్దార్ వారి సిబ్బందితో కలిసి వెళ్లి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవో ఎంఎస్ 30 ప్రకారం 2019 కి ముందు ప్రభుత్వ భూమి లో నివాసం ఏర్పాటు చేసుకుని కరెంట్ మీటర్ బిల్, నివాసం పన్ను కలిగిన పత్రాలు ఉన్నా వారు గృహాల క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్న వారి గృహాలను విచారించి తెల్ల రేషన్ కార్డుదారులకు 150 గజాల లోపు ప్రభుత్వ భూమిలో నివాసం ఏర్పాటు చేసుకున్న వారికి ఉచితంగా పట్టా అందజేస్తామన్నారు. 150 గజాల నుండి 300 గజాల లోపు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని నివాసాన్ని ఏర్పాటు చేసుకొని ఉంటే ప్రభుత్వ నిర్దేశించిన స్థలం రేటులో 15 శాతం ప్రభుత్వానికి చెల్లిస్తే వారికి ప్రభుత్వం పట్టాలు ఇస్తామన్నారు. 300 గజాల పైనుండి ఆక్రమించుకొని ఉన్నవారికి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పట్టాలు మంజూరు చేస్తామన్నారు. మీసేవ కేంద్రాలలో, గ్రామ సచివాలయాలలో ఆన్లైన్ విధానంలో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులు పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

# ఉల్లికి మారింది మనస్సు ... ఎట్టకేలకు దక్కింది "వైస్ "



రాయల్ జర్నలిజం(చీరాల) జూలై 17: స్థానిక 18వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఉల్లిపాయల సుబ్బయ్య మనసు మార్చుకున్నారు. ఈనెల 16వ తేదీన జరిగిన ఎన్నికల్లో చీరాల మున్సిపల్ చైర్మన్ పదవి తనకు దక్కలేదని తీవ్ర ఆవేదన, ఆందోళన వ్యక్తం చేసిన ఆయన కౌన్సిలర్ పదవికి రాజీనామా చేశారు. తెలుగుదేశం పార్టీపై విమర్శలు గుప్పించారు. సరిగ్గా 24 గంటల్లోనే ఉల్లిపాయల మనసు మార్చుకున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి కేటాయించటంతో నిన్న పార్టీ మోసం చేసిందని విమర్శలు చేసిన ఆయన ఇప్పుడు అదే తెలుగుదేశం పార్టీని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. చీరాల మున్సిపల్ చైర్మన్ పదవి మంచాల సాంబశివరావుకు దక్కటంతో ఉల్లిపాయల సుబ్బయ్య తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ కౌన్సిల్ హాల్ నుండి బయటకు వెళ్లిపోయారు. చైర్మన్ పదవి దక్కుతుందని ఆశించిన ఆయనకు నిరాశ ఎదరవటంతో తీవ్రస్థాయిలో ఆవేదన చెందారు. తెలుగుదేశం పార్టీపై విమర్శలు చేశారు. దీనిపై పార్టీలో తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. ఉల్లిపాయలకు సముచిత స్థానం కల్పించాలని సంకల్పించింది. రాత్రికి రాత్రే ఉల్లిపాయలతో మాట్లాడారు. ఆవేశంతో ఊగిపోయిన ఆయన పార్టీ నాయకులు బుజ్జగింపుతో శాంతించారు. వైస్ చైర్మన్ పదవి కేటాయిస్తున్నట్లు ప్రకటించటంతో ఉల్లిపాయల సుబ్బయ్య సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీలో తాను ఎక్కడ నష్టపోలేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రెండు సార్లు చైర్మన్ పదవి ఆశించి భంగపడ్డ తాను కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చైర్మన్ పదవి వస్తుందని ఆశతో ఎదురు చూశారు. మూడోసారి కూడా నిరాశ ఎదురవటంతో కొంత ఆవేదనతో బాధతో మాట్లాడానే తప్ప, తెలుగుదేశం పార్టీ మీద తనకు ఏమాత్రం వ్యతిరేకత లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో చాలా నష్టపోయానని తెలిపారు. చీరాల ఎమ్మెల్యే కొండయ్య కు ఎల్లప్పుడూ అండగా ఉంటానని చెప్పారు. పార్టీకి కంకణ బద్ధుడై పని చేస్తానని తెలిపారు. తప్పుగా మాట్లాడితే క్షమించాలని ఉ ల్లిపాయల సుబ్బయ్య అన్నారు.

# సింగిల్ యూజ్ ... జూలై 19 నుండి ఇక క్లోస్...

**-బాపట్ల జిల్లాలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం**

**-వ్యాపారులు, దుకాణదారులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలి**

**-దీర్ఘకాలం ఉపయోగపడే వస్తువులనే ప్రజలు వాడాలి**



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 17: బాపట్ల జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చాలనే లక్ష్యంతో, జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి కీలక ప్రకటన చేశారు. ఈ నెల జూలై 19వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ నిషేధంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు, అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు విస్తృత ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఈ నెల19న బాపట్ల మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డ్‌లో భారీ అవగాహన సదస్సు, ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు రెండు వేల మంది పాల్గొనున్నారు. కార్యక్రమంలో వెయ్యి మంది విద్యార్థులు, మరో వెయ్యి మంది అధికారులు, ప్రజలు పాల్గొని ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేస్తారు. ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల నుండి 10వ తరగతి ఆ పైబడిన 200 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులైన ప్లాస్టిక్ కప్పులు, ప్లేట్లు, క్యారీ బ్యాగులు, స్ట్రాలు వంటి వాటిపై పూర్తి నిషేధం విధించినట్లు కలెక్టర్ తెలియజేశారు. వ్యాపారులు, దుకాణదారులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలి అని ఆయన ఆదేశించారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను అమ్మినా, కొన్నా క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నిషేధం జిల్లాలోని 4 మున్సిపాలిటీలు, 25 మండలాల్లో పటిష్టంగా అమలు చేయబడుతుందని స్పష్టం చేశారు. ప్రజలు దీర్ఘకాలం ఉపయోగపడే వస్తువులను వాడాలని, ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పాడైన ప్లాస్టిక్‌ను సేకరించి రీసైకిల్ చేయాలని, తద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్ రహిత వస్తువులను వినియోగించడాన్ని ప్రోత్సహించాలని,




అందుకు అరటి నారు, జనపనార, బాదం ఆకులు, వస్త్రపు సంచులను వాడాలని సూచించారు. డ్వాక్రా మహిళలు, ఎస్.ఎస్.జి. సభ్యుల నుంచి ప్లాస్టిక్ రహిత వస్తువుల తయారీకి ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమగ్ర నిషేధం



ద్వారా బాపట్ల జిల్లాలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించి, స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ పునరుద్ఘాటించారు. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఉచిత విద్యుత్ పథకం.. 125 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్! ఎవరికి వర్తిస్తుందంటే..?

పాట్నా, : బీహార్ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి నితీష్ కుమార్ రాష్ట్ర ప్రజలకు మరో హామీ ఇచ్చారు. ఇప్పటికే భారీగా పెన్షన్లు పెంచిన నితీష్ ప్రభుత్వం.. ఇప్పుడు ఎన్నిక ముందు ఉచిత విద్యుత్ ప్రకటించింది. అర్హత కలిగిన గృహాలకు 125 యూనిట్ల విద్యుత్తును ఉచితంగా అందిస్తామని గురువారం సీఎం నితీష్ ప్రకటించారు. ఈ పథకం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1.67 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తుందని భావిస్తున్నారు. ఆగస్టు 1 నుండి రాష్ట్రంలోని గృహ వినియోగదారులకు 125 యూనిట్ల వరకు విద్యుత్తు ఉచితంగా లభిస్తుంది.ప్రస్తుత కుటిర్ జ్యోతి యోజన కింద గ్రామీణ లబ్ధిదారులు యూనిట్‌కు రూ.1.97 కు విద్యుత్తును పొందుతుండగా,



గ్రామీణ ప్రాంతాల్లోని ఇతర గృహ వినియోగదారులు యూనిట్‌కు రూ.2.52 చెల్లిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో ప్రామాణిక రేటు యూనిట్‌కు రూ.7.57, కానీ ప్రభుత్వ సబ్సిడీ కారణంగా యూనిట్‌కు రూ.4.52 కు తగ్గుతుంది.

**సౌర విద్యుత్ వ్యవస్థలతో..**

రాబోయే మూడు సంవత్సరాలలో ఇంటి పైకప్పులపై లేదా ప్రజా ప్రదేశాలలో సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికలను కూడా ముఖ్యమంత్రి నితీష్ తెలియజేశారు. "మేం మొదటి నుంచీ అందరికీ సరసమైన ధరలకు విద్యుత్ అందిస్తున్నాం. ఇప్పుడు ఆగస్టు 1, 2025 నుండి అంటే జూలై బిల్లు నుండే రాష్ట్రంలోని అన్ని గృహ వినియోగదారులు 125 యూనిట్ల వరకు విద్యుత్ కోసం ఎటువంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని మేం నిర్ణయించాం. దీని వల్ల రాష్ట్రంలోని మొత్తం 1.67 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుంది. రాబోయే మూడు సంవత్సరాలలో ఈ గృహ వినియోగదారులందరి సమ్మతితో ప్రయోజనాలను అందించడానికి వారి పైకప్పులపై లేదా సమీపంలోని ప్రజా ప్రదేశాలలో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించాం" అని సీఎం నితీష్ అన్నారు. కుటిర్ జ్యోతి పథకం కింద అత్యంత పేద కుటుంబాలకు, సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి అయ్యే మొత్తం ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని, మిగిలిన కుటుంబాలకు ప్రభుత్వం తగిన మద్దతు ఇస్తుందని ఆయన అన్నారు. రాబోయే మూడు సంవత్సరాలలో రాష్ట్రంలో 10,000 మెగావాట్ల వరకు సౌరశక్తి అందుబాటులో ఉంటుందని అంచనా వేసినట్లు తెలిపారు.

**ఎన్నికలను ప్రభావితం చేస్తుందా?**

2025 చివరిలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. నితీష్ కుమార్ పార్టీ జెడియు, ఎన్డిఎతో కలిసి ప్రకటించిన ఉచిత విద్యుత్ పథకం గేమ్ ఛేంజర్‌గా మారవచ్చు. బీహార్ వంటి రాష్ట్రంలో అనేక గృహాలకు విద్యుత్ బిల్లులు భారంగా ఉన్నందున 125 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ పథకం ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు సహాయం చేస్తుందని నితీష్ నేతృత్వంలోని ప్రభుత్వానికి ప్రజల మద్దతును పెంచుతుందని భావిస్తున్నారు.

# టెన్త్, ఇంటర్ అర్హతతో రైల్వేలో ఉద్యోగాలు.. ఎలాంటి రాత పరీక్షలేదు!


అమరావతి : కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన సౌత్ వెస్టర్న్ రైల్వే .. హుబ్బళ్లి, మైసూరు, బెంగళూరు డివిజన్లలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి రైల్వే రిక్రూట్ మెంట్ సెల్ దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 904 అప్రెంటీస్ పోస్టులను భర్తీ చేస్తారు. ఫిట్టర్, వెల్డర్, ఎలక్ట్రీషియన్, మెషినిస్ట్, కార్పెంటర్, పెయింటర్ విభాగాల్లో ఖాళీలు ఉన్నాయి. అర్హత కలిగిన అభ్యర్థులు ఆగస్టు 13వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చు. పదో తరగతి, ఇంటర్ అర్హత కలిగిన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇతర వివరాలు ఈ కింద చెక్ చేసుకోవచ్చు.పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన ఇన్‌స్టిట్యూట్ లేదా బోర్డు నుంచి ఇంటర్, పదో తరగతితోపాటు ఐటీఐలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి 2025 ఆగస్టు 13వ తేదీ నాటికి తప్పనిసరిగా 15 నుంచి 24 ఏళ్లలోపు ఉండాలి. ఈ అర్హతలు కలిగిన వారు ఎవరైనా ఆన్‌లైన్‌లో ఆగస్టు 13, 2025వ తేదీలోపు దరఖాస్తు




చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద ప్రతి ఒక్కరూ రూ.100 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, మహిళా అభ్యర్థులు ఎలాంటి ఫీజు చెల్లించనవసరం లేదు. ఎలాంటి రాత పరీక్షలేకుండానే విద్యార్హతల్లో సాధించిన మెరిట్ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి ఏడాది పాటు శిక్షణ అందిస్తారు. స్టైపెండ్‌తోపాటు ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తారు.

# సీసీటీవీ ఫుటేజీలో అడ్డంగా బుక్కయ్యాడు.. మల్లన్నకే మస్కా కొట్టాలని చూసిన ఆలయ ఉద్యోగి

అమరావతి : ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం ఆలయంలో వరుస దొంగతనాలు సంచలనం రేపుతున్నాయి. సాక్షాత్తు శ్రీశైలం ఆలయంలో పనిచేసే పరిచారకుడే తన చేతివాటం ప్రదర్శించాడు. శ్రీశైలం ఆలయంలో శ్రీ మల్లికార్జున స్వామి వారి హుండీ నుంచి 24,200 రూపాయలను దొంగలిస్తూ అధికారులకు పట్టుబడ్డాడు. రోజువారి భద్రతా చర్యలలో భాగంగా శ్రీశైల క్షేత్ర పరిధిలోని వివిధ ప్రదేశాలలో మొత్తం 600 కెమెరాలు ఏర్పాటు చేసి ప్రతీరోజు ఆలయ ఈఓ శ్రీనివాసరావు పలుమార్లు సి.సి. కెమెరాల పుటేజీలను పరిశీలిస్తూ సంబంధిత విభాగాలకు ఆదేశాలు జారీ చేస్తుంటారు. ప్రధానంగా క్యూ కాంప్లెక్సు, క్యూలైన్ల నిర్వహణ, ప్రధానాలయం, ప్రసాదాల విక్రయ కేంద్రం, అన్నప్రసాద వితరణ, పారిశుద్ధ్యం, కల్యాణకట్ట, వలయ రహదారి, పాతాళ గంగ మొదలైన ప్రదేశాలను తరచుగా సి.సి. కెమెరాల ద్వారా ఈఓ శ్రీనివాస రావు పరిశీలిస్తుంటారు.అయితే గురువారం వేకువ జామున ఈ.ఓ సుమారు గం. 2.00ల సమయంలో అకస్మాత్తుగా నిద్ర నుంచి మెలుకువ రావడంతో క్యాంపు కార్యాలయం నుంచి సి.సి. కెమెరా పుటేజీలను పరిశీలించారు. ఈ పరిశీలనలో ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని కూడా ఈఓ శ్రీనివాసరావు సి.సి. కెమెరా ఫుటేజీ ద్వారా పరిశీలించారు. ఆ సమయంలో అనగా సుమారు గం.2.15ని.ల సమయంలో ప్రధానాలయంలోని రత్నగర్భ గణపతి స్వామి ఆలయానికి దగ్గరలో గల హుండీ వద్ద స్వామివారి ఆలయ పరిచారకుడు హెచ్.విద్యాదర్ అనుమానస్పదంగా ఉండడాన్ని ఈఓ గుర్తించారు. వెంటనే వెళ్లి ఆకస్మిక తనిఖీ చేయవలసినదిగా భద్రతాధికారి అయిన యం.మల్లికార్జునను ఆదేశించారు. వెంటనే ముఖ్య భద్రతాధికారి



మల్లికార్జున ఆకస్మిక తనిఖీని చేపట్టారు.తనిఖీలో హెచ్ విద్యాధర్ పరిచారకుడు స్వామివారి ఆలయం హుండీ నుంచి నగదును తస్కరించి, స్వామివారి ఆలయంలో తీర్థ ప్రసాదాలు అందజేసే ప్రదేశంలో గల బీరువాలో దాచినట్లుగా గుర్తించారు. వెంటనే ఆలయ ప్రధానార్చకులు హెచ్. వీరయ్యస్వామి, ఆలయ ఎ.ఈ.ఓ ఎం. హరిదాసు సమక్షములో పంచనామాను నిర్వహించి తస్కరించిన నగదును పరిశీలించారు. ఈ పరిశీలనలో హెచ్. విద్యాధర్, రూ.24,220/- నగదును తస్కరించినట్లుగా గుర్తించారు. అనంతరం సమగ్ర విచారణకు ఆదేశించారు. ప్రాథమికంగా హెచ్.విద్యాధర్, పరిచారకను విధుల నుంచి తొలగించి, తగు విచారణ కోసం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తామని ఈవో తెలిపారు.

# బండి సంజయ్‌కి మరోసారి సిట్ నోటీసులు

హైదరాబాద్: తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ కొనసాగుతోంది. అమెరికా నుంచి ప్రభాకర్ రావు రాక తరువాత ఈ కేసు విచారణలో సిట్ మరింత దూకుడుగా ముందుకు సాగుతోంది. విచారణలో భాగంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి సిట్ మరోసారి నోటీసులు పంపింది. విచారణకు సమయం ఇవ్వాలని సిట్ అధికారులు నోటీసుల్లో కోరారు. దీంతో ఈనెల 24న విచారణకు బండి సంజయ్ సంసిద్ధత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లోని లేక్ వ్యూ గెస్ట్ హౌస్ లో బండి సంజయ్‌ని సిట్ అధికారులు విచారించునున్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో ఓ వైపు అధికారుల పాత్ర ఏ మేరకు ఉందనే అంశంపై ఆరా తీస్తూనే.. అప్పట్లో ఫోన్ ట్యాపింగ్‌కు గురైన వారి నుంచి వాంగ్మూలాలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ఇప్పటికే టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కూడా సిట్ విచారణకు సాక్షిగా హాజరై వాంగ్మూలం అందించారు. ఈ క్రమంలో బండి సంజయ్ వాంగ్మూలాన్ని సైతం అధికారులు రికార్డ్ చేయనున్నారు.బీఆర్ఎస్ హయాంలో వందల సంఖ్యలో కాంగ్రెస్ నేతల ఫోన్లను ట్యాప్ చేశారని, ఫోన్ ట్యాపింగ్



కారణంగా తాము రాజకీయంగానూ నష్టపోయాయని.. గెలవాల్సిన కొన్ని సీట్లలో ఓడిపోయామనేది రాజకీయ నాయకుల వాదన. మరో కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా ఇదే రకమైన వాదన వినిపించారు. కాంగ్రెస్ కంటే బీజేపీ నేతల ఫోన్లనే ఎక్కువగా ట్యాపింగ్ చేశారని ఆయన గతంలో ఆరోపించారు. త్వరలోనే సిట్ ముందుకు హాజరై వాంగ్మూలం ఇస్తానన్నారు. కేసును సీబీఐకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు.గతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో ఉన్న బండి సంజయ్ నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక ఉద్యమాలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. బీజేపీ కార్యక్రమాలను భగ్నం చేసేందుకు తనతో పాటు కుటుంబ సభ్యుల, వ్యక్తిగత సిబ్బంది ఫోన్లను నాటి ప్రభుత్వం ట్యాపింగ్ చేసిందని బండి సంజయ్ గతంలో ఆరోపించారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో బండి సంజయ్‌ను సాక్షిగా విచారించే అవకాశం ఉంది. బండి సంజయ్ వాంగ్మూలం ఈ కేసులో కీలకంగా మారే అవకాశం ఉంది. దీనిపై ఆయన ఏమి చెబుతారు, దర్యాప్తుకు ఏవిధంగా సహకరిస్తారు అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# ఉచిత గ్యాస్ సిలిండర్ల కోసం డబ్బు ముందే కట్టే పనిలేదు: సర్కార్ కీలక నిర్ణయం



అమరావతి : ఏపీలోని కూటమి సర్కార్ దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ విధానంలో కీలక మార్పు తీసుకొచ్చింది. ఇప్పటి వరకూ లబ్ధిదారులు సిలిండర్ బుక్ చేసుకుని ముందుగా డబ్బులు చెల్లించాల్సి వచ్చేది. ఆ తరువాతే రాయితీగా ప్రభుత్వం ఇచ్చే సొమ్ము బ్యాంకు ఖాతాల్లో జమవుతూ ఉండేది. ఇకపై ఆ విధానం పూర్తిగా మారనుంది. లబ్ధిదారులు సిలిండర్ బుక్ చేసిన వెంటనే, తగిన రాయితీ మొత్తం ప్రభుత్వమే లబ్ధిదారుల డిజిటల్ వాలెట్ లేదా బ్యాంక్ ఖాతాలో ముందుగా జమ చేస్తుంది. ఆ డబ్బులతో వారు గ్యాస్ ఏజెన్సీకి చెల్లించవచ్చు. అంటే%**%** ఇకపై ఒక్క రూపాయి కూడా ముందుగా చెల్లించాల్సిన అవసరం లేదు. ఇది మహిళలకు కొంత మేరకు ఆర్థిక ఊరట కలిగించే మార్గంగా భావిస్తున్నారు.ఈ మార్పును ప్రస్తుతం ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లోని ఆరు గ్యాస్ ఏజెన్సీల పరిధిలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. ఇది విజయవంతమైతే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న గ్యాస్ ఏజెన్సీల సహకారంతో ఈ పైలట్ ప్రాజెక్ట్ చేపట్టినట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.ప్రస్తుతం అర్హులకు కూటమి ప్రభుత్వం ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందిస్తోంది. కానీ రాయితీ జమ కావడంలో ఆలస్యంతో వినియోగదారుల్లో అసంతృప్తి వ్యక్తమైంది. అందుకే కొత్త విధానం ద్వారా చక్కని సేవలందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మరి ఈ ఆవిష్కరణ ఎక్కడికీ తీసుకెళ్తుందో చూడాలి.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఏపీలో ఆ కొత్త హైవే ఆరు లైన్లుగా..



అమరావతి : హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి 65ను గొల్లపూడి వరకు విస్తరించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌కు లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల హైదరాబాద్, విజయవాడ మధ్య ప్రయాణం మరింత సులభతరం అవుతుంది. అంతేకాకుండా చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారికి అనుసంధానం చేయడం ద్వారా విజయవాడ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుకున్నది సాధించింది.. కేంద్రం దగ్గర పట్టుబట్టి మరీ ఆ హైవేకు గ్రీన్‌సిగ్నల్ తెచ్చుకుంది. హైదరాబాద్-విజయవాడ మధ్య %చీ‌ఎ%-65 రహదారిని గొల్లపూడి వరకు విస్తరించేందుకు లైన్ క్లియర్ అయ్యింది. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ విషయాన్ని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌కు లేఖ ద్వారా తెలియజేశారు. ఈ హైవేను గొల్లపూడి వరకు ఆరు వరసలుగా విస్తరించాలని ఎంపీ శివనాథ్ కేంద్రాన్ని కోరారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు.. ఆయన కూడా కేంద్రానికి రిక్వెస్ట్ చేశారు. ఈ మేరకు నేషనల్ హూవే అథారిటీ ఆఫ్ ఇండియా (%చీనా×%) అధికారులు ఆమోదం తెలిపారు. ఇప్పుడు 28 కి.మీ అదనంగా పెరిగింది.. అంటే ప్రస్తుతం 226 కి.మీ మేర డీపీఆర్ సిద్ధం చేస్తున్నారు.. ఈ హైవేతో హైదరాబాద్, విజయవాడ మధ్య ప్రయాణం మరింత సులువు కానుంది.హైదరాబాద్-విజయవాడ నేషనల్ హైవే-65 రద్దీగా ఉంటుంది.. ఈ రహదారిని ఆరు లైన్లుగా విస్తరించాలని కేంద్రం నిర్ణయించింది. అయితే ఈ రోడ్డును విజయవాడ సమీపంలోని గొల్లపూడి వరకు విస్తరించాలనే డిమాండ్ వినిపించింది. ముందు నేషనల్ హైవే-65 విస్తరణ మల్కాపురం నుంచి విజయవాడ శివారులోని గొల్లపూడి దగ్గర పశ్చిమ బైపాస్ వరకు చేయాలనుకున్నారు. దాదాపు రూ.8000 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అయితే %చీనా×% అధికారులు ఒక ప్రతిపాదన చేశారు. గొల్లపూడి వరకు కాకుండా అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు క్రాస్ అయ్యే కంచికచర్ల వరకే విస్తరించాలని అనుకున్నారు. దీనివల్ల విస్తరణ 226 కి.మీ నుండి 198 కి.మీకు తగ్గుతుంది అన్నారు. ఈ ఆలోచనను ఏపీ ప్రభుత్వం వ్యతిరేకించింది.. గొల్లపూడి వరకు ఆరు వరుసలు చేయాలని కోరింది. ఇప్పుడు గ్రీన్ సిగ్నల్ వచ్చింది.ఈ మేరకు గొల్లపూడి మీదుగా వెళుతున్న విజయవాడ పశ్చిమ బైపాస్‌ను నేషనల్ హైవేకు అనుసంధానం చేస్తారు. ఈ నిర్ణయంతో హైదరాబాద్-విజయవాడతో పాటుగా హైదరాబాద్-చెన్నై మార్గాన్ని కూడా కనెక్ట్ చేయొచ్చంటున్నారు. ఇబ్రహీంపట్నం, పరిటాల, ఐతవరం ప్రాంతాల్లో బైపాస్‌లు వస్తాయి. అయితే ఇబ్రహీంపట్నం రింగ్ దగ్గర మాత్రం సమస్య ఉందని.. వీటీపీఎస్ కాలువ వరకు ఫ్లైఓవర్ నిర్మించాలని ప్లాన్ చేస్తున్నారట. అప్పుడు ఇబ్రహీంపట్నం నుంచి ఛత్తీస్‌గఢ్‌కు వైపు వెళ్లే నేషనల్-30 కూడా కనెక్ట్ అవుతుంది అంటున్నారు. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం అనుకున్నది సాధించింది. ఈ నేషనల్ హైవే విస్తరణతో హైదరాబాద్ నుంచి వచ్చేవారికి అమరావతికి వచ్చేవారితో పాటుగా.. అమరావతి నుంచి హైదరాబాద్ వెళ్లేవారికి సౌకర్యంగా ఉంటుంది. ఇటు చెన్నై-కోల్‌కతా హైవేకు కూడా అనుసంధానం ఉంటుందని.. ఇటు విజయవాడ ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని భావిస్తున్నారు.

# ఏఐ పుణ్యమా అని.. ఒకే మాట మీద పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, జగన్..!



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో హిందీ భాషపై జరుగుతున్న చర్చ రాజకీయంగా దుమారం రేపుతోంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ హిందీ జాతీయ భాష అని పేర్కొనడం చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ స్పందిస్తూ హిందీని ఒక భాషగా నేర్చుకోవాలని, విద్య ఇంగ్లీష్ మీడియంలో ఉండాలని అభిప్రాయపడ్డారు. అయితే, ఆయన హిందీని జాతీయ భాషగా పేర్కొన్నట్లు వైరల్ అవుతున్న వీడియోను కొందరు ఖండించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యా విధానం ఉండాలని జగన్ సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో హిందీ భాషపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవల హిందీ భాషపై స్పందిస్తూ.. తెలుగు మాతృభాష అయితే హిందీ పెద్దమ్మ భాష అంటూ వ్యాఖ్యానించారు. పనిలో పనిగా హిందీని జాతీయ భాషగా చెప్పుకొచ్చారు. అదే దారిలో ఇటీవల మంత్రి నారా లోకేష్ ఓ ఇంటర్వ్యూలో హిందీ మన జాతీయ భాష అనడం చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో తాజాగా ఈ హిందీ భాష ఎపిసోడ్‌పై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కూడా స్పందించారు. హిందనీ ఒక భాషగా నేర్చుకోవాలని.. కానీ విద్య మాత్రం ఇంగ్లీష్ మీడియంలో ఉండాలని తన అభిప్రాయాన్ని చెప్పారు. అయితే వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడిన సమయంలో హిందీని మన జాతీయ భాషగా పేర్కొన్నట్లుగా ఓ వీడియో వైరల్ అవుతోంది.వైఎస్ జగన్ హిందీని జాతీయ భాష అంటూ చెప్పినట్లుగా వీడియో సోషల్ మీడియాలో వైరల్ చేస్తుండటంతో కొందరు స్పందించారు. వైఎస్ జగన్‌పై ఏఐ సాయంతో కుట్ర జరుగుతోందని.. వైఎస్ జగన్ అనని మాటలు కూడా అన్నట్లుగా వీడియోను వైరల్ చేస్తున్నారంటూ ఓ నెటిజన్ ట్వీట్ చేశారు. ఈ వీడియోను ఒకసారి గమనిస్తే ఇదంతా అర్థమవుతుందంటూ వీడియోను ట్వీట్ చేశారు. వైఎస్ జగన్ హిందీని జాతీయ భాష అంటూ మాట్లాడినట్లు వీడియో ఉంది.. దాని కిందే జగన్ ఒరిజనల్ వీడియోలో ఏం మాట్లాడారో కూడా ఉంది. కాబట్టి జగన్ ఎక్కడా హిందీని జాతీయ భాషగా పేర్కొనలేదన్నారు. అలాగే ఈ ఫేక్ వీడియోపై చర్యలు తీసుకోవాలని నెటిజన్ కోరారు.మరోవైపు వైఎస్ జగన్ హిందీ భాష అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించటానికి హిందీని ఒక భాషగా బోధించడంలో తప్పులేదు అన్నారు. భాషగా హిందీ నేర్చుకోవడం అవసరమే.. హిందీ ఒక ఆప్షనల్ సబ్జెక్ట్‌గా ఉంటే చాలన్నారు. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ఇంగ్లీష్ ఉండాలని.. ఇంగ్లీష్‌ను ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులకు నేర్పిస్తే ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయన్నారు. అలాగే ప్రాంతీయ భాషలు తప్పనిసరి సబ్జెక్టుగా ఉండాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మాతృభాషను మొదటి భాషగా, రెండవ భాషగా హిందీ లేదా ఇతర భాషలను ఎంచుకోవచ్చు అన్నారు.ఇంగ్లీష్ మీడియం ద్వారా కొత్త మార్పుకు నాంది పలుకుతుందని.. విద్యార్థులకు మంచి భవిష్యత్‌కు బాట వేస్తుందన్నారు జగన్. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విద్యా విధానాన్ని రూపొందించాల్సిన అసవరం ఉందన్నారు. తాను చదువుకున్న సమయంలో కూడా హిందీని మొదటి భాషగా నేర్చుకున్నట్లు చెప్పారు. హిందీ భాషపై రాజకీయంగా వివాదాలు పక్కన పెట్టి.. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మాట్లాడితే బావుటుంది అన్నారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.

# దేవుడి సాక్షిగా చెబుతున్నా ఆ హత్యతో నాకు సంబంధం లేదు



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాళహస్తిలో జనసేన ఇంచార్జ్ కోట వినుత డ్రైవర్ రాయుడు హత్య కలకలం రేపింది. ఈ కేసులో వినుత, ఆమె భర్తతో సహా ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిపై వినుత ఆరోపణలు చేయగా, ఆయన తన ప్రమేయం లేదని ప్రమాణం చేశారు. అసలు రాయుడుని ఎవరు, ఎందుకు హత్య చేశారు? ఈ కేసు రాజకీయ మలుపులు తిరుగుతుండటంతో శ్రీకాళహస్తిలో ఉత్కంఠ నెలకొంది.ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాళహస్తి జనసేన ఇంచార్జ్ కోట వినుత డ్రైవర్ రాయుడు హత్య సంచలనంగా మారింది. ఈ కేసులో కోట వినుత, ఆమె భర్త చంద్రబాబు సహా ఐదుగుర్ని తమిళనాడు పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఎపిసోడ్‌లో శ్రీకాళహస్తి ఎంఎల్యే బొజ్జల సుధీర్ రెడ్డిపై వినుత ఆరోపణలు చేశారు. సుధీర్ రెడ్డి కుట్ర చేశారంటూ వినుత చెప్పుకొచ్చారు.. ఈ క్రమంలో బొజ్జల సుధీర్ రెడ్డి తిరుమల శ్రీవారి ఆలయ ప్రాంగణంలో స్పందించారు. రాయుడు హత్యకు తనకు ఎలాంటి సంబంధం లేదంటూ.. దేవుడి మీద, తన పిల్లల మీద ప్రమాణం చేస్తున్నాను అన్నారు. తనకు కుటుంబం ఉందని.. పిల్లలు ఉన్నారని.. దేవుడి సన్నిధిలో ప్రమాణం చేసి చెబుతున్నాను అన్నారు. ఈ ఘటనలో తన ప్రమేయం లేదని.. .. రాజకీయ కారణాలతో ఘటన జరిగిందన్నారు. వైఎస్సార్‌సీపీవారు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం బొక్కసంపాళానికి చెందిన శ్రీనివాసులు అలియాస్ రాయుడు మృతదేహం చెన్నైలో అనుమానాస్పద స్థితిలో దొరికింది. రాయుడు శ్రీకాళహస్తి జనసేన ఇంఛార్జ్ కోట వినుత దగ్గర డ్రైవర్‌గా పనిచేసేవాడు.. చెన్నై పోలీసులు ఈ కేసులో వినుతతో పాటు ఆమె భర్త చంద్రబాబు సహా ఐదుగుర్ని అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. రాయుడు హత్యకేసులో ఆరోపణలు రావడంతో వినుతను జనసేన పార్టీ నుంచి సస్పెండ్ చేశారు.ఈ నెల 8న రాయుడు మృతదేహాన్ని చెన్నై సెవెన్‌వెల్స్ ఎంఎస్ నగర్ హౌసింగ్ బోర్డు వెనుక వైపు కూవం నది దగ్గర పోలీసులు గుర్తించారు. అతడి ఒంటిపై గాయాలు ఉండటంతో హత్య చేసి ఉంటారనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రాయుడు చేతిపై వినుత పేరుతో టాటూ కూడా ఉన్నట్లు తేలింది. ఈ క్రమంలో జనసేన శ్రీకాళహస్తి ఇంఛార్జ్ వినుత, భర్త చంద్రబాబు, వారి సహాయకుడు గోపి, కారు డ్రైవరు షేక్ దాసన్, జనసేన ఐటీ వింగ్ నిర్వాహకుడు శివకుమార్‌లను అరెస్ట్ అయ్యారు. ఈ కేసు సంచలనంగా మారింది.వినుత పర్సనల్ వీడియోలను మొబైల్‌తో రికార్డ్ చేస్తుండగా ఆమె భర్త చంద్రబాబు రాయుడికి వార్నింగ్ ఇచ్చారని.. అలాగే వినుతకు సంబంధించిన సమాచారాన్ని మరో రాజకీయ నేతకు చేరవేస్తున్నారని గత నెలలో కూడా ఓసారి హెచ్చరించినట్లు పోలీసులు చెబుతున్నారు. రాయుడ్ని ఉద్యోగం నుంచి తొలగించినట్లు గత నెలలో వినుత ఒక ప్రకటన ద్వారా చెప్పారు. ఇటీవల రాయుడ్ని పిలిచి వినుత, చంద్రబాబులు వినుతలు నాలుగు రోజుల పాటు వారి ఇంటిలో నిర్బంధించి దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం రాయుడ్ని ఈ నెల 7న హత్యచేసి.. ఇదంతా బయటపడుతుందని భావించి.. అదేరోజు సాయంత్రం మృతదేహాన్ని కారులో తమిళనాడు వైపు తీసుకెళ్లినట్లు వివరించారు.తమిళనాడు సరిహద్దులో ఆ కారు ఆగిపోవడంతో.. మరో కారు తీసుకొచ్చి అందులో మృతదేహాన్ని మార్చి.. అక్కడి నుంచి తీసుకెళ్లి కూవం నది దగ్గర పడేసి వెళ్లినట్లు పోలీసులు చెప్పారు. శ్రీకాళహస్తిలోలోనూ తాము పలు ఆధారాలను సేకరించామన్నారు తమిళనాడు పోలీసులు. రాయుడు గత పదేళ్లుగా వినుత, చంద్రబాబు డ్రైవర్‌గా, సహాయకుడిగా పనిచేస్తున్నాడు.. ఇంతలోనే ఈ ఘటన జరిగింది.

# ఏపీకి మరో కొత్త ఎయిర్‌పోర్ట్ వస్తోంది..



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకాకుళం జిల్లా పలాసలో కార్గో ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు వేగంగా అడుగులు వేస్తోంది. దాదాపు 1200 ఎకరాల్లో ఈ విమానాశ్రయం నిర్మించనున్నారు. ఈ మేరకు కీలక సమావేశం నిర్వహించారు. విమానాశ్రయం ద్వారా స్థానికంగా యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. భూసేకరణకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయల రుణం తీసుకోనుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త ఎయిర్‌పోర్టులపై ఫుల్ ఫోకస్ పెట్టింది.. ఈ మేరకు భూసేకరణతో పాటుగా మిగిలిన ప్రక్రియ దిశగా అడుగులు వేస్తున్నారు. అయితే శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గంలో కార్గో ఎయిర్‌పోర్టు రాబోతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆలోచనలతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్గో ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తయితే పలాస ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. ఈ మేరకు విమానశ్రయం అంశంపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. దయచేసి ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ఎవరూ అడ్డు చెప్పవద్దని కోరారు.ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకాకుళం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనుకుంటున్నారని.. అందుకే పోర్టులు, ఎయిర్‌పోర్టుల నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. ఎయిర్‌పోర్టు నిర్మాణంతో స్థానికంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశలు వస్తాయన్నారు. అలాగే ఈ చుట్టుపక్కల ప్రాంతాల్లో భూముల విలువ కూడా పెరుగుతుంది అననారు. అయితే, కొందరు కావాలనే ఎయిర్‌పోర్టుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. వైఎస్సార్‌సీపీకి చెందిన ఒక నాయకుడు మరో ప్రాంతంలో ఎయిర్‌పోర్టు కట్టాలని కోరడం విచిత్రం ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేదని ఎద్దేవా చేశార. గత ప్రభుత్వ హయాంలో ప్రజలను, ప్రతిపక్ష నాయకులను హింసించడమే ఎజెండాగా పనిచేశారన్నారు. అలాంటి నేతలు ఇప్పుడు విమానాశ్రయం వద్దని నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మూరు?లు ఏం మాట్లాడినా ఎయిర్‌పోర్టు మాత్రం ఆగిపోదన్నారు.పలాసకు రాబోతున్న కార్గో ఎయిర్‌పోర్టు కోసం మొత్తం 1200 ఎకరాల భూమిని సేకరిస్తున్నామని ఆర్డీవో తెలిపారు. దీనిలో 200 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉండగా.. మినిగిలిన వెయ్యి ఎకరాలు సేకరిస్తున్నామన్నారు. ఈ భూ సేకరణ గ్రామాలకు ఇబ్బంది లేకుండా చేస్తామని.. చీపురుపల్లి, మెట్టూరు, అనకాపల్లిలో ఎక్కువ భూమిని సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ విమానాశ్రయానికి సంబంధించి మూడుసార్లు భూపరీక్షలు చేస్తారు.. అధికారులు 25 కిలోమీటర్ల పరిధిలో ఉన్న కొండలు, విద్యుత్ లైన్లు లేకుండా సర్వే చేస్తున్నారు.పలాసకు కార్గో ఎయిర్‌పోర్టువ వస్తే ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది అంటున్నారు. అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని.. దీన్ని ఆపడానికి ప్రయత్నించడం సరికాదన్నారు స్థానికులు. 'ఎయిర్‌పోర్టుపై ప్రజల్లో ఉన్న భయాలను తొలగించాలి.. ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలి. ఎన్ని ఎకరాల్లో ఎయిర్‌పోర్టు నిర్మిస్తారో చెప్పాలి. ఎయిర్‌పోర్టు వస్తుంటే అడ్డుకుంటున్నారు.. రైతులను భయపెడుతున్న వారిని అడ్డుకోవాలి' అని స్థానిక రైతులు కోరుతున్నారు.రాష్ట్రంలో కొత్తగా నాలుగు విమానాశ్రయాల అభివృద్ధి కోసం ఎ.పి.ఎ.డి.సి.ఎల్.వెయ్యి కోట్ల రూపాయల రుణం తీసుకోనుంది. ఈ రుణానికి ప్రభుత్వం హామీ ఇస్తుంది.. హడ్కో ద్వారా ఈ రుణం తీసుకోనున్నారు. ఈ మేరకు ఎ.పి.ఎ.డి.సి.ఎల్.ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ రూ.వెయ్యి కోట్ల రుణానికి ప్రభుత్వం హామీ ఇవ్వాలని నిర్ణయించింది.

# కోటీశ్వరుల్ని చేసే కేంద్రం స్కీమ్.. ఏటా రూ. 1.50 లక్షలతో కోట్ల సంపద.. చిన్న ట్రిక్‌తో అధిక వడ్డీ!




అమరావతి : రిస్క్ లేకుండా మంచి లాభాలు అందుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఎన్నో పొదుపు పథకాల్ని ఆఫర్ చేస్తోంది. ఇందులో ప్రధానంగా పబ్లిక్ ప్రావిడెంట్ గురించి మాట్లాడుకోవాలి. ఇక్కడ గ్యారెంటీ రిటర్న్లు వస్తాయి. మెచ్యూరిటీకి కోట్లల్లో కూడా అందుకోవచ్చు. అయితే.. ఇక్కడ ఒక ట్రిక్‌తో అధిక వడ్డీ పొందే అవకాశం ఉంటుంది. దీని గురించి ఇప్పుడు చూద్దాం.డబ్బు సంపాదించడమే కాదు.. దానిని మేనేజ్ చేయడం కూడా తెలిసుండాలి. అంటే నిర్వహణ అన్నమాట. అవును సంపాదించడంతోనే పనైపోదు. దీనిని తెలివిగా పొదుపు చేస్తూ.. మళ్లీ డబ్బు సృష్టిస్తుండాలి. అంటే పెట్టుబడులు పెట్టడం అలవర్చుకోవాలి. చాలా మంది దీని గురించి పెద్దగా ఆలోచించరు. పెట్టుబడుల విషయానికి వస్తే స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్లు, బంగారం ఇలా చాలానే ఉంటాయి. అయితే వీటిల్లో కాస్త రిస్క్ ఉంటుంది. బ్యాంక్ డిపాజిట్లలో వడ్డీ పెద్దగా రాదని వెనుకడుగు వేస్తారు. ఇక ఎలాంటి రిస్క్ లేని పెట్టుబడుల విషయానికి వస్తే.. కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుబాటులో ఉన్నాయి. వీటినే పోస్టాఫీస్ పథకాలు అంటారు. ఇక్కడ అస్సలు రిస్క్ లేకుండా.. ప్రభుత్వ హామీతో.. స్థిరంగా గ్యారెంటీ రిటర్న్లు వస్తాయి.ఇందులో మనం అత్యంత ఆదరణ పొందిన పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ స్కీమ్ గురించి తెలుసుకుందాం. ఇందులో వడ్డీ రేటు ప్రస్తుతం 7.10 శాతంగా ఉంది. వడ్డీ తక్కువే అయినప్పటికీ.. దీర్ఘకాలంలో దీంట్లో అన్నింటికంటే ఎక్కువ బెనిఫిట్స్ ఉంటాయి. ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ. 500 నుంచి ఇన్వెస్ట్ చేయొచ్చు. గరిష్ట పెట్టుబడి రూ. 1.50 లక్షలుగా ఉంది. ఇక దీనిని సంవత్సరంలో ఒకేసారి పెట్టుబడి పెట్టొచ్చు. లేదా ఇన్‌స్టాల్‌మెంట్ రూపంలోనూ చెల్లించొచ్చు. ఈ స్కీమ్ కాలపరిమితి 15 ఏళ్లుగా ఉంటుంది. ఇంకా అవసరమైతే ఐదేళ్ల చొప్పున పొడిగించుకుంటూ వెళ్లొచ్చు. ఇలా దీర్ఘకాలంలో కోటీశ్వరులు అయ్యే అవకాశం కూడా ఉంటుంది.ఇక్కడ కాంపౌండింగ్ (చక్రవడ్డీ) మ్యాజిక్ పనిచేస్తుంది. అంటే ఏటా వడ్డీపై వడ్డీ వస్తూనే ఉంటుంది. ఇదే సమయంలో ఈ పథకంలో ట్రిపుల్ టాక్స్ బెనిఫిట్స్ ఉంటాయి. అంటే పెట్టుబడి, వడ్డీ, మెచ్యూరిటీ రాబడిపై టాక్స్ ఉండదు.అయితే పీపీఎఫ్‌లో ఎక్కువ వడ్డీ పొందేందుకు ఒక ట్రిక్ ఉంటుంది. పీపీఎఫ్‌లో మీరు ఎంత పెట్టుబడి పెడుతున్నారనే దానికన్నా, ఏ రోజున పెడుతున్నారు అనే ఒక చిన్న 'ట్రిక్' తెలిస్తే, ఎలాంటి అదనపు పెట్టుబడి లేకుండానే మరింత ఎక్కువ వడ్డీని పొందొచ్చు.పీపీఎఫ్ వడ్డీని ప్రతినెలా 5వ తేదీ నుంచి నెలాఖరు వరకు ఉన్న కనిష్ట బ్యాలెన్స్‌పైనే లెక్కిస్తారు. మీరు ఏదైనా నెలలో 5వ తేదీ లోపు మీ పీపీఎఫ్ ఖాతాలో డబ్బు డిపాజిట్ చేస్తే, ఆ నెల మొత్తం వడ్డీ మీకు లభిస్తుంది. ఉదాహరణకు మీరు ఆగస్ట్ 4న రూ. 1.5 లక్షలు డిపాజిట్ చేస్తే, జులై నెల వడ్డీ కూడా వస్తుంది. అదే మీరు ఆగస్ట్ 6న రూ. 1.5 లక్షలు డిపాజిట్ చేస్తే, ఆ నెలకు వడ్డీ రాదు. మీకు ఆగస్టు నుంచి మాత్రమే వడ్డీ లెక్కిస్తారు. దీనివల్ల మీరు ఒక నెల వడ్డీని కోల్పోతారు.పీపీఎఫ్ పథకంలో గరిష్ట మొత్తం అంటే ఏటా రూ. 1.5 లక్షల్ని క్రమం తప్పకుండా పెట్టుబడి పెడుతూ వెళ్తే, దీర్ఘకాలంలో మీరు కోటీశ్వరులు కావొచ్చు. ఇక్కడ నెలకు రూ. 12,500 చొప్పున కూడా జమ చేయొచ్చు. ఇక్కడ ముందుగా ప్రతి సంవత్సరం రూ. 1.50 లక్షలు డిపాజిట్ చేస్తే.. ప్రస్తుతం ఉన్న 7.10 శాతం వడ్డీ రేటు ప్రకారం 15 ఏళ్లకు మీ చేతికి రూ. 40.68 లక్షలు వస్తాయి. ఇక్కడ పెట్టుబడి రూ. 22.50 లక్షలు కాగా.. వడ్డీతోనే రూ. 18.18 లక్షలు వస్తుంది.ఇక కాల పరిమితిని మరో ఐదేళ్లు పొడిగించుకుంటే అంటే అప్పుడు 20 ఏళ్లకు మీ పెట్టుబడి రూ. 30 లక్షలపై రూ. 36.58 లక్షల మేర వడ్డీ వస్తుంది. ఇక్కడ మొత్తం చేతికి రూ. 66.58 లక్షలు వస్తాయి.మరో ఐదేళ్లు పొడిగించినట్లయితే 25 ఏళ్లకు మీ పెట్టుబడి మొత్తం రూ. 37.50 లక్షలు అవుతుంది. ఇక్కడ రూ. 65.58 లక్షలు వడ్డీ ద్వారానే పొందొచ్చు. ఇక్కడ మెచ్యూరిటీకి మీ చేతికి రూ. 1.03 కోట్లు వస్తాయి.ఇక రూ. 1.50 లక్షలు అనేది గరిష్ట పెట్టుబడి. మీరు ఇంతే జమ చేయాలని లేదు. మీకు తోచినంత.. మీ స్థోమతను బట్టి డబ్బుల్ని జమ చేయొచ్చు. ఉదాహరణకు నెలకు రూ. 5 వేల చొప్పున ఏటా రూ. 60 వేలు, రూ. 10 వేల చొప్పున ఏటా రూ. 1.20 లక్షలు ఇలా ఎంతైనా మీ ఇష్ట ప్రకారం డిపాజిట్ చేసే అవకాశం ఉంటుంది.

# Narasimha Rao changed India's future, we are enjoying fruits of his reforms today: Chandrababu Naidu



Former prime minister PV Narasimha Rao was a visionary who changed the future of India and we are enjoying the fruits of his reforms today, Andhra Pradesh Chief Minister N Chandrababu Naidu said on Tuesday. Addressing a lecture on "The Life and Legacy of former PM Shri PV Narasimha Rao", Naidu termed him a "great statesman" and recalled that he knew 17 languages."Before 1991, India followed the socialist economic model. Economy saw 'licence raj', foreign investment was limited... By 1991, India was facing a major economic crisis. By mid-1991, foreign exchange reserves hit an all time low. We were forced to pledge our sovereign gold," he said."It was time to bring bold reforms, and usher in forward-looking policy. He became (Rao) PM in June 1991, he recognised the crisis was an opportunity, and that India needed bold economic reforms. He launched the historic economic reforms," Naidu said ."He changed the future of India, we are all here today enjoying the fruits of this reform," he said.The Andhra Pradesh chief minister said this was despite the fact that the government then did not have an absolute majority."He (Rao) was heading a minority government, not a comfortable government. To bring in bold reforms, political consensus is required. He was able to convince all stakeholders," Naidu said.He said after the reforms by Rao, Atal Bihari Vajpayee during his tenure worked on building the infrastructure.Naidu also lauded Prime Minister Narendra Modi, crediting him for India's economic growth.He said India witnessed coalition governments from 1989-2004, and because of economic reforms, coalition governments were able to produce better results."In 2014 came a turning point... Modi ji brought not just political stability, but also a renewed sense of global pride," Naidu said."Wealth has to be created, but we have to continuously reduce the gap between the haves and have nots. That is the best policy Narendra Modi ji has brought," he said.Naidu said the next 20 years are very crucial for India."India will move to the position of being the third largest economy by 2028... I am 100 per cent confident, by 2047, we will be the number one economy," he said.Naidu also took a tour of the Prime Ministers' museum and library earlier.

# Cong to hold strategy meet on July 15 for upcoming Parliament session



Congress Parliamentary Party chairperson Sonia Gandhi has convened a meeting of top party leaders on July 15 to finalise strategy for the upcoming Monsoon session of Parliament, which is expected to be stormy with the opposition raring to raise several issues like EC's special intensive revision in Bihar and Operation Sindoor.Sources said the Parliamentary strategy group meeting would be attended by the Leaders of Opposition in Rajya Sabha and Lok Sabha, Mallikarjun Kharge and Rahul Gandhi, besides the deputy leaders in both houses and the chief whips and whips of the party.The meeting will be chaired by Sonia Gandhi at her 10 Janpath residence and will also be attended by some senior leaders who are part of the strategy group.The government has announced that the Monsoon session of Parliament will begin on July 21 and continue till August 21, a week longer than planned earlier, signalling a heavy legislative agenda.The sources said the Congress is likely to take up the issues of special intensive revision (SIR) of electoral rolls in Bihar being carried out by the Election Commission (EC) ahead of the assembly polls.It has joined several opposition parties in challenging the SIR in the Supreme Court and senior Congress leader and lawyer Abhishek Singhvi is arguing the case.The Congress wants the SIR to be scrapped, alleging that it is "unconstitutional" and is aimed at disenfranchising around two crore voters in the state.The Congress is also likely to seek answers from the government on what it claims were "lapses and losses" during Operation Sindoor and the circumstances that led to the cessation of hostilities following US President Donald Trump's claims of mediation in the India-Pakistan conflict to avert a nuclear war.The government has rejected Trump's claims with Prime Minister Narendra Modi telling him, during a phone call last month, that India has never accepted mediation and would not ever accept it in future.The INDIA bloc parties have been demanding a debate on the Pahalgam attack and Operation Sindoor -- the strike on terror sites in Pakistan-controlled areas by the Indian armed forces in response to the April 22 massacre by terrorists in Kashmir.The issue of US tariffs against India is also likely to be taken up during the discussions, besides the state of the economy, prices and unemployment.The issue of impeachment of Justice Shekhar Kumar Yadav of the Allahabad High Court is also likely to come up as the notice for moving a motion for his removal is also pending before the Rajya Sabha Chairman.The Congress has objected to certain remarks by Justice Yadav which it alleged are "communal" and not expected from a person holding such a position.Once the strategy on issues that the party wants to raise in Parliament is finalised, the Congress will speak to other opposition parties to evolve a joint plan of action for the Monsoon session, the sources said.The longer duration of the session comes amid the government's plans to bring in key legislations, including one to facilitate the entry of the private sector in the atomic energy domain.The government is planning to amend the Civil Liability for Nuclear Damage Act and the Atomic Energy Act to implement the announcement in the Union Budget to open up the nuclear sector for private players.

# YSRCP only party in Andhra responding to people's difficulties: Jagan



Andhra Pradesh opposition leader Jagan Mohan Reddy on Wednesday said the YSRCP is the only party in the state that is addressing the concerns of various sections of the people and questioning the TDP-led NDA government over its alleged deceptions.Addressing a press conference at the YSRCP central office in Tadepalli, Reddy said the YSRCP is the only party responding to the concerns of various sections of people, including farmers, women, unemployed youth, students, and government employees."The only remaining opposition party in the state is the YSRCP. Today, it is the only party responding to the difficulties faced by the people, whether it's farmers, women, unemployed youth, students, or even government employees," Reddy said.Claiming that democracy, law and order, and the overall political climate have become "questionable" under the N Chandrababu Naidu-led government, Reddy said the YSRCP is the only party raising concerns, particularly about 143 "unfulfilled poll promises".He added that the YSRCP has been persistently leading protests on critical issues, including a demand for crop insurance for farmers on December 13, 2024, and statewide agitations against power tariff hikes on December 24, 2024.Jagan claimed that Naidu levied excess power tariffs on people, amounting to Rs 18,272 crore and added that YSRCP also campaigned under the banner of 'Babu surety, mosam (cheating) guarantee' banner on March 12 to protest the alleged discontinuation of education-focused welfare programmes.Likewise, he said YSRCP also launched the campaign 'recalling Chandrababu's manifesto' to highlight the alleged non-fulfilment of key welfare promises.According to the YSRCP chief, a climate of fear is prevailing in the state amid alleged "conspiracies orchestrated" by Naidu.Recalling several of his visits across the state in recent months, Reddy claimed the government has been deploying police to prevent people from attending his meetings and has allegedly filed cases against some of those who did attend.Listing multiple instances where "false FIRs" were allegedly filed against YSRCP leaders during his visits to a mirchi (chilli) yard, a mango market, and a condolence meeting for a slain party member, Reddy alleged his efforts to support farmers during price crashes were also met with "police action and mass arrests".He questioned why raising public issues is "being treated as a crime" under the current regime and criticised the government for trying to "suppress discussions around its unfulfilled manifesto promises"—including the alleged failure to deliver unemployment aid to jobless youth, distribute free cooking gas cylinders, provide pensions, and reimburse fee, among others.He stressed, however, that political parties have the right to reach out to the public and hold meetings.Accusing Naidu of "following a modus operandi" in which false witnesses are used to file cases and arrest people, Reddy claimed that, using this approach, anyone could be arrested.Claiming that Naidu is "misusing the police" to obstruct his visits, Reddy said the Andhra Pradesh police department—once known for its exemplary work and people-friendly reforms—is now witnessing resignations.Citing the case of young IPS officer Siddarth Kaushal, who recently resigned, Reddy claimed that officers who do not toe the line of the NDA government are "being harassed".He further alleged that Naidu is "withholding no-objection certificates for officials seeking deputation to Delhi"."If the police are strong, criminals will leave the state—but instead, good officers are the ones leaving," he said, adding that hundreds of police personnel, including several senior IPS officers, are allegedly being harassed with false cases and denied postings.He further alleged that the TDP-led NDA government is now using DIG-level officers as "collection agents" to extract kickbacks from sand, liquor, and other cash-rich activities in various constituencies.He alleged that kickbacks from these activities are being funnelled to local MLAs, as well as to Naidu and the State Minister for HRD, IT and Electronics, Nara Lokesh.Further, the opposition leader claimed that the NDA government has borrowed Rs 1.75 lakh crore—accounting for 52.4 per cent of the total Rs 3.3 lakh crore debt incurred by the previous YSRCP government—in just 13 to 14 months.Reddy also issued a warning to Naidu and the officials aligning with him, stating that they would "face the consequences" of their actions, while asserting that the NDA government may last only another three years.The YSRCP chief vowed that the opposition party would not be "intimidated by the alleged fake cases" filed against its leaders and cadres, and promised to "continue fighting on behalf of the people"."Your (Naidu's) government may last another three years—after that, we will return. I am warning both you and the officials toeing your line by filing cases; you will pay back with interest. You will reap what you sow. Don't forget this," Reddy claimed.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# Airstrike Caught On Live TV: Israeli Missiles Hit Syrian Defence HQ In Damascus

In a dramatic moment caught on live television, an Israeli missile strike targeted Syria's Ministry of Defence building in Damascus just as a news anchor was broadcasting. The female anchor was visibly shocked as a massive explosion erupted behind her, shaking the camera and sending a large cloud of grey smoke into the sky. In a state of panic, she fled the scene mid-broadcast. The video of the incident has since gone viral across social media platforms.The strike was part of Israel's ongoing military operations in Syria, marking the third consecutive day of airstrikes. According to reports, the Israel Defense Forces (IDF) first struck near the entrance of the Syrian Defence Ministry in the morning, followed by a larger bombing of the same location several hours later.The escalation comes amid intensifying clashes between Syrian government forces and Druze militias in the southern city of Sweida. Visuals from Damascus show extensive damage and thick plumes of smoke rising from buildings, reflecting the magnitude of the strikes.The Israeli military has indicated that more strikes could follow. The IDF has already targeted Syrian government convoys and increased its presence along the borders, suggesting a deepening involvement in the region.Israeli Prime Minister Benjamin Netanyahu addressed the nation in a video message posted on X (formerly Twitter), expressing solidarity with the Druze community in Israel and Syria. "My brothers, the Druze citizens of Israel: the situation in Sweida, the situation in southwestern Syria, is very serious. The IDF is operating, the Air Force is operating, other forces are operating. We are acting to save our Druze brothers and to eliminate the gangs of the regime," he said.

## Air India Finds No Fault In Boeing 787 Fuel Control Switches After DGCA Directive




Air India has successfully completed precautionary inspections on the fuel control switch (FCS) locking mechanisms of all its Boeing 787-8 Dreamliners, with no faults detected, officials from the Tata-owned airline confirmed.The move came after the Directorate General of Civil Aviation (DGCA) issued a directive earlier this week, asking all Indian operators to inspect the FCS of specific Boeing models - including all B787 Dreamliners and certain B737s - by July 21.According to a communication sent to pilots late Wednesday, Air India stated: "All our Boeing 787-8 aircraft have also undergone Throttle Control Module (TCM) replacement in line with Boeing's maintenance schedule. The FCS is part of this module."Air India, which operates 33 Dreamliners, said its engineering teams initiated the inspections over the past weekend and have since completed checks across the fleet without discovering any issues. The airline informed its pilots that they are now fully compliant with the DGCA's July 14 directive.Pilots were also reminded to maintain vigilance and to report any irregularities in the technical log, as per existing protocols. The airline added that a specific diagnostic tool is available for operational use in case any concern arises during flights.This round of precautionary inspections comes amid increased scrutiny following the preliminary report by the Aircraft Accident Investigation Bureau (AAIB) into the crash of AI 171, which controversially suggested a possible "suicide theory." The report has drawn backlash from the pilot community, with many objecting to what they believe is an unfair insinuation against the flight crew, both of whom died in the crash.Multiple pilots expressed concern over the report's tone: "A Dreamliner operated by a Japanese carrier recently experienced twin engine failure post-landing, even though the FCS remained in the 'run' position. Such failures can happen for various reasons, and FCS switches may toggle without direct pilot input. To imply pilot intent in the preliminary AAIB report is both unjust and deeply troubling," they said.While Air India continues to uphold its safety standards through rigorous maintenance and inspections, the broader aviation community in India is calling for restraint in attributing causes during the early phases of crash investigations.

## Akbar Brutal But Tolerant, Babur Ruthless: New NCERT Textbook's Description of Mughal Era

The NCERT social science textbook for Class VIII, titled 'Exploring Society: India and Beyond', highlights alleged "religious intolerance and brutality" during the Mughal era. It describes Akbar's rule as a mix of "brutality" and "tolerance", labels Babur as a "ruthless conqueror", and portrays Aurangzeb as a "military ruler" who reinstated taxes on non-Muslims.Babur, the first Mughal emperor, is depicted in the textbook as both cultured and intellectually curious in his autobiography. However, it also notes his reputation for being "brutal and ruthless". The book states, "Babur was also a brutal and ruthless conqueror, slaughtering entire populations of cities, enslaving women and children, and taking pride in erecting 'towers of skulls' made from the slaughtered people of plundered cities."

Historical Context in Education

The updated Class 8 social science textbook combines history, geography, civics, and economics into one resource for the first half of the academic year. A second part will be released later. Previously covered in Class VII, topics on the Delhi Sultanate have now been shifted to Class VIII following recommendations from the National Curriculum Framework for School Education (NCFSE)-2023.A note titled "Darker Periods in History" accompanies these chapters. It states that no one today should be held accountable for past events. The section on the Delhi Sultanate mentions attacks on sacred images in Buddhist, Jain, and Hindu temples driven by both plunder and iconoclasm.The Class VIII science textbook 'Curiosity' showcases India's scientific heritage from ancient discoveries to modern concepts. It integrates traditional knowledge with contemporary scientific education to foster curiosity, environmental awareness, ethical values, and critical thinking among students.In its foreword, NCERT mentions that the textbook aims to promote scientific temper and rational thinking through real-life connections and value-based education. The 228-page book includes sections like 'Probe and Ponder' and 'Be a Scientist' to encourage scientific inquiry among students.A section titled 'Our Scientific Heritage' discusses India's traditional variolation method against smallpox long before modern vaccines. It links ancient practices to current advancements by highlighting Indian vaccine companies' contributions during the Covid-19 pandemic.The chapter 'Particulate Nature of Matter' credits Acharya Kanad with introducing the concept of Parmanu




(atom). Another chapter discusses ancient texts mentioning alloys used for medicinal purposes. The book also covers ISRO missions like Chandrayaan 1-3 for lunar studies, Aditya L1 for solar research, and Mangalyaan for Mars exploration.

Incorporating Inspirational Stories

The updated English textbook includes a chapter on Major Somnath Sharma, India's first Param Vir Chakra awardee recognized for bravery at the Battle of Budgam. Stories about Verghese Kurien and Bibha Chowdhuri are also featured.The Class 5 English textbook 'Santoor' encourages students to explore various vocations through illustrations showing diverse professions like a woman pilot alongside a male chef. An illustration of a woman panchayat head is included in a chapter about panchayats.


## Newly Opened Mall Engulfed in Flames In Iraq, 60 Dead; 3 Days of Mourning Declared

At least 50 people were killed in a fire that broke out early Thursday at a shopping mall eastern Iraqi city of Kut, state media said."We have compiled a list of 59 victims whose identities have been confirmed, but one body was so badly burned that it has been extremely difficult to identify," Reuters quoted a city health official as saying, as more bodies are being recovered."The number of victims has reached about 50 people, martyrs and injured, in the tragic fire at a major shopping center" which broke out late on Wednesday, the Wasit province governor, Mohammed al-Miyahi, told the official INA news agency.The mall was opened just five days ago, according to a report in AFP.Unverified viral footage circulating online showed a massive section of a building engulfed in flames, thick black smoke billowing into the sky.CNN geolocated a video shared on Facebook, confirming it depicted a multi-story building in Kut consumed by fire, with a crowd trapped on the rooftop as firefighters worked to contain the blaze. Another video posted on X showed people calmly evacuating the building even as flames roared above them.Photos shared on Telegram cap-



tured crowds gathered behind barriers at an unverified location during the day, with emergency vehicles stationed nearby. According to local media, Wasit's governor has announced three days of mourning for the fire victims.The cause of the fire remains unknown, but officials have opened an investigation. "We have filed lawsuits against the building and mall owner," the Wasit governor told INA, stating that preliminary findings would be released within 48 hours.Ambulances continued transporting casualties until 4 a.m., overwhelming a hospital in Kut, located roughly 160 km (100 miles) southeast of Baghdad.In view of the tragedy, Miyahi declared three days of provincial mourning and confirmed legal action would be taken against the building and mall owner.







# వెస్టిండీస్‌కు బిగ్ షాక్.. ఆండ్రీ రస్సెల్ గుడ్ బై!



మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్లుంది వెస్టిండీస్ క్రికెట్ బోర్డు పరిస్థితి. అసలే పేలవ ఆట తీరుతో పతనావస్థకు చేరిన వెస్టిండీస్ క్రికెట్‌కు విధ్వంసకర బ్యాటర్ ఆండ్రీ రస్సెల్ బిగ్ షాకిచ్చాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఆస్ట్రేలియాతో సొంతగడ్డపై జరిగే ఐదు టీ20ల సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లే తన కెరీర్‌లో చివరి ఇంటర్నేషనల్ మ్యాచ్‌లని పేర్కొన్నాడు. తన ఇలాకాలో జరిగే రెండు టీ20 మ్యాచ్‌లు ఆడి రిటైర్మెంట్ ప్రకటిస్తానని వెస్టిండీస్ క్రికెట్ బోర్డుకు సమాచారమిచ్చాడు. అతని నిర్ణయానికి వెస్టిండీస్ క్రికెట్ బోర్డు ఆమోదం తెలిపింది. రిటైర్మెంట్‌పై రస్సెల్ ఓ సుదీర్ఘ పోస్ట్‌ను అభిమానులతో పంచుకున్నాడు.'వెస్టిండీస్‌కు ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలో గర్వించదగ్గ విషయాల్లో ఒకటి. నా చిన్నప్పుడు ఈ స్థాయికి చేరుకుంటానని అస్సలు ఊహించలేదు. కానీ మనం ఎంత ఎక్కువగా ఆడితే, ఆటను ప్రేమించడం ప్రారంభిస్తే మనం ఏమి సాధించగలమో గ్రహిస్తాం. నేను మెరూన్ కలర్ జెర్సీలో ఒక ముద్ర వేసి తదుపరి తరానికి ఆదర్శంగా నిలవాలనుకున్నాను.వెస్టిండీస్ తరఫున ఆడటం నాకు చాలా ఇష్టం. అలాగే నా కుటుంబం, స్నేహితుల సమక్షంలో ఆడటాన్ని కూడా ఇష్టపడుతా. అక్కడే నా సొంత ప్రతిభను ప్రదర్శించడంతో పాటు నాణ్యమైన ప్రదర్శనలు చేయడానికి అవకాశం లభిస్తుంది. కరేబియన్ నుంచి వస్తున్న తదుపరి తరం క్రికెటర్లకు రోల్ మోడల్‌గా ఉంటూనే నా అంతర్జాతీయ కెరీర్‌ను ఉన్నతంగా ముగించాలనుకుంటున్నాను.' అని రస్సెల్ ఒక ప్రకటనలో తెలిపాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన రస్సెల్.. ఫ్రాంచైజీ లీగ్స్‌లో కొనసాగనున్నాడు. 2011లో వెస్టిండీస్ తరఫున టీ20లోకి అడుగుపెట్టిన రస్సెల్.. 2019 నుంచి జట్టులో కీలక ఆటగాడిగా మారాడు. అతను వెస్టిండీస్ తరఫున ఇప్పటి వరకు 84 టీ20లు ఆడి 22 సగటుతో 1078 పరుగులు చేశాడు. ఇందులో మూడు హాఫ్ సెంచరీలు ఉండగా.. బెస్ట్ స్కోర్ 71. బౌలింగ్‌లో 30.59 సగటుతో 61 వికెట్లు పడగొట్టాడు.2011లోనే వన్డేల్లోకి అరంగేట్రం చేసిన రస్సెల్.. 56 మ్యాచ్‌లు ఆడి 27.21 సగటుతో 1034 పరుగులు చేశాడు. ఇందులో 4 హాఫ్ సెంచరీలు ఉండగా.. బెస్ట్ స్కోర్ 92 నాటౌట్. 31.84 సగటుతో 70 వికెట్లు తీసాడు. చివరి వన్డేను రస్సెల్..2019లో బంగ్లాదేశ్‌తో ఆడాడు.వెస్టిండీస్ తరఫున ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడిన రస్సెల్..2 పరుగులు మాత్రమే చేసి ఒక్క వికెట్ తీసాడు. ఫ్రాంచైజీ లీగ్ ప్లేయర్‌గా.. టీ20 స్పెషలిస్ట్ ఆల్‌రౌండర్‌గా గుర్తింపు పొందిన రస్సెల్.. ఇప్పటి వరకు 561 మ్యాచ్‌ల్లో 26.39 సగటు, 168 ప్లస్ స్ట్రైక్ రేట్‌తో 9,316 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, 33 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అటు బౌలర్‌గా అతను 25.85 సగటుతో 485 వికెట్లు పడగొట్టాడు.

# చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ.. ఆల్‌టైమ్ రికార్డ్!




టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో మూడు ఫార్మాట్లలో 900 ప్లస్ రేటింగ్ పాయింట్స్ అందుకున్న తొలి భారత ఆటగాడిగా నిలిచాడు. తాజాగా ఆల్‌టైమ్ టీ20 ర్యాంకింగ్స్‌లో విరాట్ కోహ్లీ రేటింగ్ పాయింట్స్ ఐసీసీ అప్‌డేట్ చేసింది. 897 రేటింగ్ పాయింట్స్ నుంచి 909కి పెంచింది. దాంతో కోహ్లీ అరుదైన ఫీట్ సాధించాడు. టెస్ట్ క్రికెట్‌లో విరాట్ కోహ్లీ కెరీర్ బెస్ట్ రేటింగ్ పాయింట్స్ 937 కాగా.. వన్డేల్లో 911 పాయింట్స్.ఆల్ టైమ్ టీ20 ర్యాంకింగ్స్‌లో డేవిడ్ మలన్ 919 రేటింగ్ పాయింట్స్‌తో అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. సూర్యకుమార్ యాదవ్ 909 రేటింగ్ పాయింట్స్‌తో మూడో స్థానంలో నిలిచాడు. టీ20 ప్రపంచకప్ 2024 విజయం తర్వాత పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లీ.. ఇంగ్లండ్ పర్యటనకు ముందు టెస్ట్ క్రికెట్‌కు కూడా వీడ్కోలు పలికాడు. ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు.విరాట్ కోహ్లీ తన కెరీర్‌లో 125 అంతర్జాతీయ టీ20లు ఆడి 48.69 సగటు, 137.04 స్ట్రైక్‌రేట్‌తో 4,188 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీతో పాటు 38 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 123 టెస్ట్ మ్యాచ్‌ల్లో 46.35 సగటుతో 9230 పరుగులు చేశాడు. ఇందులో 30 శతకాలు ఉన్నాయి. వన్డే ఫార్మాట్‌లో కొనసాగుతున్న కోహ్లీ.. ఇప్పటికే 51 శతకాలతో 14000 పరుగులు చేశాడు. మూడు ఫార్మాట్లలో శతకాలు నమోదు చేసిన అతి తక్కువ బ్యాటర్లలో కోహ్లీ ఒకడు.విరాట్ కోహ్లీ 2017, 2018లో ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ అందుకున్నాడు. వన్డే ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీతో పాటు టీ20 ప్రపంచకప్ కూడా గెలిచాడు. డబ్ల్యూటీసీ టైటిల్ ఒక్కటే అతని కెరీర్‌కు లోటుగా మిగిలిపోయింది. రెండు సార్లు ఫైనల్ ఆడినా టైటిల్ దక్కలేదు.

# ఒకే రోజు అనుష్క, రష్మిక? ఎవరిది పైచేయి?



స్టార్ హీరోయిన్స్ అనుష్క శెట్టి, రష్మిక మందన్నలకు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఒకప్పుడు వరుస సినిమాలతో బ్లాక్ బస్టర్స్ హిట్స్ సంపాదించుకున్న అనుష్క. ఇప్పుడు కాస్త స్లో అయ్యారని చెప్పాలి. చివరగా మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి మూవీతో వచ్చి మంచి హిట్ ను సొంతం చేసుకున్నారు. ఆడియన్స్ ను ఫుల్ గా మెప్పించారు.ఇప్పుడు ఘాటీ మూవీలో యాక్ట్ చేస్తున్నారు అనుష్క. అయితే సినిమాల స్పీడ్ తగ్గినా.. స్వీటీకి క్రేజ్ మాత్రం చెక్కుచెదరకుండా ఉంది. మరోవైపు.. రష్మిక అయితే వేరే లెవెల్ లో దూసుకుపోతున్నారు. వరుసగా భారీ సినిమాల్లో నటిస్తున్నారు. అంతే కాదు బాక్సాఫీస్ వద్ద అన్నీ వేల కోట్ల హిట్స్ ను సొంతం చేసుకుంటున్నారు.తన క్రేజ్ రోజురోజుకూ పెంచుకుంటూ పోతున్నారు. ప్రస్తుతం ది గర్ల్ ఫ్రెండ్ వంటి లేడీ ఓరియంటెడ్ మూవీ సహా పలు భారీ సినిమాల్లో యాక్ట్ చేస్తున్నారు. అయితే ఇప్పుడు అనుష్క, రష్మిక ఒకే రోజు తమ సినిమాలతో సందడి చేయనున్నారని తెలుస్తోంది. సెప్టెంబర్ 5న ఘాటీ, గర్ల్ ఫ్రెండ్ సినిమాలు రిలీజ్ అవ్వనున్నాయని టాక్ వినిపిస్తోంది.క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ క్రైమ్ డ్రామా ఘాటీపై ఆడియన్స్‌లో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన పోస్టర్స్ అండ్ అప్డేట్స్ మంచి రెస్పాన్స్ సంపాదించుకున్నాయి. ఆడియన్స్ లో బజ్ క్రియేట్ చేశాయి. ఏప్రిల్ లో విడుదల కావాల్సి ఉన్నా.. కొన్ని కారణాల వల్ల ఆలస్యమైంది.ఇప్పుడు కొత్త రిలీజ్ తేదీని సెప్టెంబర్ 5గా ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు.. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్న ది గర్ల్ ఫ్రెండ్ మూవీ కూడా అదే విడుదల తేదీపై దృష్టి సారించింది. కెరీర్ లో ఫస్ట్ టైమ్ రష్మిక నటిస్తున్న లేడీ ఓరియెంటెడ్ సినిమా అదే. దీంతో సినీ ప్రియులు, అభిమానులు ఎదురుచూస్తున్నారు.ప్రస్తుతానికి బజ్ అంతగా లేకపోయినా రష్మిక మూవీ కాబట్టి ఆటోమేటిక్ గా క్రియేట్ అవుతుంది. అలా ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద అనుష్క, రష్మిక పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. ఘాటీ స్టోరీ లైన్ ఇప్పటికే తెలిసినా.. ఇంకా ది గర్ల్ ఫ్రెండ్ కు సంబంధించిన అప్డేట్స్ లేవ్. దీంతో ఏ సినిమా ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి. ముఖ్యంగా కంటెంట్ పైనే రిజల్ట్ ఆధారపడుతుందని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు.

# షాకింగ్ ట్విస్ట్: 'కూలీ' స్టోరి ఇదేనా?



ఖైది, విక్రమ్, లియో లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను తెరకెక్కించాడు లోకేష్ కనగరాజ్. స్క్రీన్ ప్లే మాస్టర్ గా గుర్తింపు తెచ్చుకున్నాడు. గ్రిప్పింగ్ నేరేషన్ తో సీట్ ఎడ్జ్ థ్రిల్లర్లను అందించే స్పెషలిస్టుగా దేశవ్యాప్తంగా పాపులరయ్యాడు. అందుకే ఇప్పుడు అతడి నుంచి వస్తున్న 'కూలీ' గురించి అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రంలో సూపర్ స్టార్ రజనీకాంత్ ని అతడు ఏ రేంజులో చూపిస్తాడో చూడాలన్న ఆసక్తి అందరిలోను ఉంది. ఇక ఇదే చిత్రంలో నాగార్జున లాంటి పెద్ద స్టార్ నటిస్తుండడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.కూలీ కథాంశం గురించి ఇప్పటికే రకరకాల ఊహాగానాలు ఉన్నాయి. ఎన్ని ఊహాగానాలు ఉన్నా, లోకేష్ కనగరాజ్ కానీ, అతడి టీమ్ కానీ 'కూలీ' కథాంశం ఏమిటన్నది లీక్ ఇవ్వలేదు. టీజర్ లో గడియారాలు, బంగారం వగైరా ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీంతో కొన్ని ఆన్ లైన్ టికెటింగ్ వెబ్ సైట్లు కథను వండే ప్రయత్నం చేసాయి. రజనీ, లోకేష్ కనగరాజ్ ఎలాంటి హింట్ ఇవ్వకుండానే కొన్ని వెబ్ సైట్లు కూలీ కథపై ఊహాజనిత కథనాలు అల్లాయి.సూపర్‌స్టార్ రజనీకాంత్ కూలీ చిత్రంలో ఆసక్తికర పాత్రలో నటించారు. అతడు ప్రతీకారం కోసం ఎదురు చూసే ఏజ్డ్ స్మగ్లర్ దేవా పాత్రలో నటించాడు. యుక్తవయసులో బ్యాలెన్స్ ఉండిపోయిన పగ ప్రతీకారాలను లేట్ ఏజ్ లో దేవా ఎలా తీర్చుకున్నాడు? అన్నదే కూలీ కథాంశం. అయితే అతడి కంటూ గతంలో ఒక మాఫియా గ్యాంగ్ ఉంటుంది. దానిని వృద్ధుడు అయ్యాక తిరిగి పునరుద్ధరించాలనుకుంటాడు. అదే క్రమంలో గడియారాల స్మగ్లింగ్ తో అతడికి పనేంటి? అన్నది ఆసక్తికరంగా మారుతుంది. బంగారం స్మగ్లర్ గా కనిపిస్తూనే, గడియారాలను దొంగిలించి దానిలోని సాంకేతికతను దొంగిలించే వాడిగా అతడి పాత్ర మల్టిపుల్ షేడ్స్ తో రక్తి కట్టిస్తుంది.లెటర్‌బాక్స్‌డ్ వివరాల ప్రకారం.. కూలీలో రజనీకాంత్ పాత్ర దేవా.. మాఫియా ముఠా లీడర్ అతడు. తన పాత ముఠాను తిరిగి రంగంలోకి దించాలని ఒక ప్రణాళికను రూపొందిస్తాడు. "వృద్ధుడైన బంగారం స్మగ్లర్ తన పాత మాఫియా బృందాన్ని తిరిగి తెచ్చేందుకు పాతకాలపు బంగారు గడియారాలలో దాగి ఉన్న ఒక ప్రత్యేక సాంకేతికతను ఉపయోగిస్తాడు. ఆ ప్రత్యేక గడియారాన్ని దొంగిలించి తెస్తాడు. కానీ తన సామ్రాజ్యాన్ని తిరిగి పొందాలనే అతడి ఆశ చాలా పెద్దది. ప్రణాళిక కఠినమైనది. నేరం, దురాశ వంటి అంశాలు అతడిని ఎటు లాక్కెళ్లాయి? అన్నది తెరపైనే చూడాలి.దేవా గత తప్పిదాలను సరిదిద్దుకోవాల్సిన అవసరం ఎందుకు కలిగింది? అన్నది తెరపైనే చూడాలని అమెరికాకు చెందిన 'ఫండగో' టికెటింగ్ వెబ్ సైట్ తన కథనంలో పేర్కొంది. దేవా యువకుడిగా ఉన్నప్పుడు కొందరితో వైరం ఏర్పడుతుంది. తన గత తప్పులు తెలుసుకుని సరిదిద్దుకునేందుకు ప్రయత్నిస్తాడు. యవ్వనంలో ఘటనలకు ప్రతీకారం కోసం నిరంతర అన్వేషణ కొనసాగిస్తాడు. అతడి అల్లకల్లోలమైన ప్రతీకార జర్నీ కాంప్లికేషన్స్ తెర నిండుగా యాక్షన్ కి కారణమవుతాయి" అని ఫండగో వెబ్ సైట్ పేర్కొంది. ఈ కథ వినేందుకు చాలా థ్రిల్లింగ్ గా అనిపిస్తోంది కదా! తెరపై లోకేష్ శైలి స్క్రీన్ ప్లే మరింత మాయాజాలం చేస్తుందని అంతా భావిస్తున్నారు. గడియారాలు, బంగారం సినిమా ప్రచార సామగ్రిలో ఎక్కువగా కనిపిస్తున్నాయి గనుక ఈ ఊహాగానాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

# ఆ సెంటిమెంట్‌ను కంటిన్యూ చేయాలని చూస్తోన్న రాజా సాబ్

టాలీవుడ్ లో రిలీజ్ డేట్ల సమస్య చాలా పెద్దదిగా మారిపోయింది. తెలుగు సినిమా స్థాయి ప్రపంచ స్థాయికి ఎదిగిన నేపథ్యంలో ప్రతీ సినిమానీ మేకర్స్ భారీ ఎత్తున తెరకెక్కిస్తున్నారు. దీంతో సినిమా నిర్మాణానికే చాలా టైమ్ పడుతుంది. ముందు ఒక డేట్ అనుకోవడం ఆ తర్వాత పర్ఫెక్షన్ విషయంలో వివిధ కారణాలతో లేటవడం, క్రమంగా సినిమా వాయిదా పడటం జరుగుతూ వస్తుంది.అలా వాయిదా పడ్డ సినిమాలు చాలానే ఉన్నాయి. మారుతి దర్శకత్వంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ చేస్తున్నది రాజా సాబ్ సినిమా అయితే ఇప్పటికే పలుమార్లు వాయిదా పడి డిసెంబర్ 5కు రిలీజ్ డేట్ ను ఫిక్స్ చేసుకుంది. వాస్తవానికి రాజా సాబ్ ఈ ఏడాది మొదట్లోనే రావాల్సింది. కానీ షూటింగ్ లేటవడంతో సినిమా వాయిదా పడి డిసెంబర్ 5న రానున్నట్టు మేకర్స్ ఫిక్స్ చేశారు.అయితే ఇప్పుడు డిసెంబర్ 5 నుంచి కూడా ది రాజా సాబ్ వాయిదా పడుతుందని కొందరంటుండటంతో డార్లింగ్ ఫ్యాన్స్ కంగారు పడుతున్నారు. ఆల్రెడీ పలుమార్లు



పోస్ట్‌పోన్ అయిన రాజా సాబ్ ఈసారైనా చెప్పిన డేట్ కు రావాలని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు ప్రభాస్ ఫ్యాన్స్. అయితే రాజా సాబ్ డిసెంబర్ 5 వాయిదా గురించి ఎన్ని వార్తలొచ్చినా అవన్నీ పుకార్లేనని ఫిక్సైపోవచ్చు.ఎందుకంటే డిసెంబర్ 5ని మిస్ చేసుకుంటే రాజా సాబ్ కు ఉన్న ఆప్షన్ సంక్రాంతి. ఆల్రెడీ సంక్రాంతికి పలు సినిమాలు కర్ఛీఫ్ వేసుకుని కూర్చున్నాయి. సోలో రిలీజ్ డేట్ ను వదులుకుని సంక్రాంతికి రిలీజ్ డేట్ ను మార్చుకుని కావాలని పోటీగా వెళ్లేంత సాహసం రాజా సాబ్ టీమ్ చేయదు. పైగా పోటీకి వెళ్తే సినిమా ఎంత బ్లాక్ బస్టర్ అయినప్పటికీ ఓపెనింగ్స్ పై ఎఫెక్ట్ పడే అవకాశముంది.కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజా సాబ్ డిసెంబర్ 5 రిలీజ్ నుంచి తప్పుకునే ఛాన్సే లేదు. పైగా డిసెంబర్ 5కు మంచి సెంటిమెంట్ కూడా ఉంది. గతంలో అదే రోజున వచ్చిన పుష్ప2, యానిమల్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద చేసిన హంగామా మామూలుది కాదు. ఇప్పుడు రాజా సాబ్ కూడా అదే డేట్ లో వచ్చి ఆ సెంటిమెంట్ ను కంటిన్యూ చేయడంతో పాటూ సోలోగా బాక్సాఫీస్ ను దున్నేయాలని ప్లాన్ చేస్తున్నారట. అదే రోజున రణ్‌వీర్ సింగ్ ధురంధర్ రిలీజవుతున్నప్పటికీ ఆ పోటీని తట్టుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. కాబట్టి రాజా సాబ్ రిలీజ్ డేట్ విషయంలో ఫ్యాన్స్ టెన్షన్ పడాల్సిన పని అసలు లేదు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM